# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 గురువారం 29 ఆగస్ట్ 2024

Digital Edition



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969


## తెలంగాణకు అక్కరకు రాని బొమ్మలను తొలగిస్తాం

**ప్రజా గొంతుక డెస్క్**



సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. సోనియాగాంధీని దెయ్యం, పిశాచి, బలి దేవత అని అన్న నువ్వా రాజీవ్ గాంధీ మీద ప్రేమ ఒలకబోసేది అని విమర్శించారు. దొడ్డి దారిన పీసీసీ ప్రెసిడెంట్ అయ్యి ఇవాళ రాజీవ్ గాంధీ మీద నువ్వు ఒలకబోస్తున్న కపట ప్రేమ అసలు రంగు అందరికీ తెలుసని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. సోనియాగాంధీని దెయ్యం, పిశాచి, బలి దేవత అని అన్న నువ్వా రాజీవ్ గాంధీ మీద ప్రేమ ఒలకబోసేది అని విమర్శించారు. దొడ్డి దారిన పీసీసీ ప్రెసిడెంట్ అయ్యి ఇవాళ రాజీవ్ గాంధీ మీద నువ్వు ఒలకబోస్తున్న కపట ప్రేమ అసలు రంగు అందరికీ తెలుసని అన్నారు.ఆలోచనల్లో కుసంస్కారం.. నీ మాటలు అష్ట వికారం అని సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి కోసం నిర్ణయించిన స్థలంలో కాంగ్రెస్ నాయకుల విగ్రహాలు ఏంటని అడిగితే కారుకూతలు కూస్తావా అని నిలదీశారు. తెలంగాణ ఉద్యమం గుండెల్లో గునపాలు దించిన నీ చేతులతో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టినా అది అవమానమే అని విరుచుకుపడ్డారు. గాంధీ విగ్రహం గాడ్సే పెడితే ఎట్లుంటదో అట్లుంటది అని ఎద్దేవా చేశారు. తెలంగాణకు అక్కరకు రాని వాళ్ల బొమ్మలను తొలగిస్తాం అని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని మళ్లీ చెబుతున్నాం.. రాసి పెట్టుకో అని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణ తల్లిని సమున్నతంగా ప్రతిష్టిస్తామని స్పష్టం చేశారు.కాగా, బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతున్నందుకే ఎమ్మెల్సీ కవితకు బెయిల్ ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలపైనా కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్పై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తమ దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు.

## పదేళ్ల పాలనలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయలే

### డిసెంబర్ 9న ఘనంగా విగ్రహాన్ని ఆవిష్కరిస్తాం

**ప్రజా గొంతుక డెస్క్**



పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి వచ్చిన అందరికీ అభినందనలు తెలిపారు. . హైదరాబాద్లోని సెక్రటేరియట్ ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహ స్థలంలో ఆయన లాంచనంగా భూమి పూజ చేశారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ తల్లి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని నిర్ణయించుకున్నామని, అయితే దసరా వరకు ముహూర్తాలు లేవని, ప్రసిద్ధ పండితుల సూచన మేరకు నేడు భూమిపూజ చేసినట్లు చెప్పారు.పదేళ్లు ఏం చేశారు. పదేళ్ల పరిపాలనలో గత పాలకులు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు నిర్మించలేదని రేవంత్ ప్రశ్నించారు. . పదేళ్లు అధికారంలో ఉన్న వారు ఎన్నో కట్టడాలు నిర్మించారని గొప్పలు చెప్పుకుంటారని, మరి తెలంగాణ తల్లిని మరిచారన్నారని నిలదీశారు... తెలంగాణకు మేమే సర్వం.. నేనే తెలంగాణ అనేలా గతపాలకులువ్యవహరించారన్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అలాంటివిధానాలకు విరుద్ధమన్నారు. ప్రగతి భవన్ పేరిటగడీ నిర్మించుకొని, భారీ కంచెలు ఏర్పాటుచేసుకొని వందలాది మంది పోలీసు పహారాపెట్టుకొని తెలంగాణ ప్రజలను అందులోకిరాకుండా నిషేధించారని, తాము అధికారంలోవచ్చాక ప్రగతి భవన్ పేరును ప్రజా భవన్గామార్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. గడీగా మారిన ప్రగతి భవనన్ను ప్రజాభవన్గా మార్చి దేశానికి ఆదర్శంగా నిలిచామని,ఇప్పుడు ఎవరైనా ప్రజా భవన్లో స్వేచ్ఛగావెళ్లవచ్చని ముఖ్యమంత్రి అన్నారు.తెలంగాణ పరిపాలనకు సచివాలయం గుండెకాయ అని సీఎం అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరడంతోపాటు తెలంగాణ అభివృద్ధికి సచివాలయం నుంచే విధాన పరమైన నిర్ణయాలు జరుగుతాయన్నారు. మంత్రులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. గత పాలకులు ఎవరూ ప్రజలకు అందుబాటులో లేకపోవడం బాధకరమన్నారు. దాదాపు ఇరవై రెండున్నర లక్షల కోట్లను అప్పటి ప్రభుత్వం ఖర్చు పెట్టిందని, తెలంగాణ విగ్రహ ఏర్పాటుకు రూ.కోటి ఖర్చు కూడా చేయలేకపోయిందన్నారు..



## తెలుగురాష్ట్రాల్లో ఎఫ్.ఎమ్ రేడియో కేంద్రాలు

**ప్రజా గొంతుక డెస్క్**




దేశవ్యాప్తంగా 234 నగరాల్లో కొత్తగా ఎఫ్.ఎమ్ రేడియోసౌకర్యం కల్పించనుంది. అందులో భాగంగా.. తెలుగురాష్ట్రాల్లో కూడా మరిన్ని ఎఫ్.ఎమ్ రేడియో కేంద్రాలు ఏర్పాటుకానున్నాయి. ఇప్పటికే ముఖ్యమైన నగరాల్లో ఎఫ్. ఎమ్ రేడియోసౌకర్యం ఉండగా.. తాజాగా మరిన్ని నగరాలలో ఎఫ్.ఎమ్రేడియో స్టేషన్లు విస్తరించనున్నాయి. అందులో ఏపీలో 22పట్టణాల్లో, తెలంగాణలో 10 పట్టణాల్లో ఎఫ్. ఎమ్ రేడియోసౌకర్యం కల్పించనుంది.ఏపీలో 68 ఎఫ్.ఎమ్ రేడియో స్టేషన్లు ఏర్పాటు కానున్నాయి. అందులో.. కాకినాడలో 4 స్టేషన్లు, కర్నూల్లో 4 స్టేషన్లు, ఆదోనిలో 3, అనంతపురం 3, భీమవరం 3, చిలకలూరిపేట 3, చీరాల 3, చిత్తూరు 3, కడప 3, ధర్మవరం 3, ఏలూరు 3, గుంతకల్ 3, హిందూపూర్ 3, మచిలీపట్నం 3, మదనపల్లె 3, నంద్యాల 3, నరసరావుపేట 3, ఒంగోలు 3, ప్రొద్దుటూరు 3, శ్రీకాకుళం 3, తాడిపత్రి 3, విజయనగరం 3.. ఎఫ్.ఎమ్ రేడియో స్టేషన్లు కొత్తగా ఏర్పాటు కానున్నాయి.ఇక తెలంగాణలో కూడా 31 ఎఫ్.ఎమ్ రేడియో స్టేషన్లు కానున్నాయి. అందులో.. ఆదిలాబాద్ 3, కరీంనగర్ 3, ఖమ్మం 3, కొత్తగూడెం 3, మహబూబ్ నగర్ 3, మంచిర్యాల 3, నల్గొండ 3, నిజామాబాద్ 4, రామగుండం 3, సూర్యాపేటలో 3.. ఎఫ్.ఎమ్ రేడియో స్టేషన్లు కొత్తగా ఏర్పాటు కానున్నాయి.

## రాష్ట్రం అభివృద్ధి చెందబోతుంది

### ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**ప్రజా గొంతుక డెస్క్**



పోలవరం ప్రాజెక్టు, పరిశ్రమలకు సంబంధించి రెండు నోట్సు్ను కేంద్రం క్లియర్ చేసింది. కేంద్రం చర్యలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం కలుగుతోందని సీఎం చంద్రబాబు అన్నారు.సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. “పోలవరం ప్రాజెక్టుకు రూ.12,127 కోట్లు ఇచ్చేందుకు కేంద్రం అంగీకరించింది. పోలవరాన్ని 2027 మార్చిలోగా పూర్తి చేసేందుకు షెడ్యూల్ ఏర్పాటు చేశారు. పోలవరం విషయంలో ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామను అభినందనలు.పోలవరానికి కేంద్రం పెండింగ్ నిధులు ఇవ్వాలి. కేంద్రం ఇవ్వలేదని ఎప్పుడూ పోలవరం పనులు ఆపలేదు.2019లో పోలవరం ప్రాజెక్టుకు శనిగ్రహం ఆవరించింది. రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం పనులకు గ్రహణం పట్టింది. 2021 నాటికి పోలవరం పూర్తి చేసి ఉండాలి. వైకాపా హయాంలో కేంద్రం రూ.8వేల కోట్లు ఇచ్చింది, పీపీపీ లేఖ కూడా రాసింది. ఐదేళ్లుగా పురుషోత్తమపట్నం, పట్టిసీమను ఉపయోగించుకోలేదు. ప్రధాని, కేంద్ర మంత్రులను కలిసి మళ్లీ పోలవరాన్ని ట్రాక్లో పెట్టగలిగాం.

## అక్రమార్కుల గుండెల్లో హైడ్రా దడ...

**ప్రజా గొంతుక డెస్క్**



త్వరలో హైడ్రా పేరిట ప్రత్యేక చట్టం రూపొందించనున్నట్లు కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. దీనికి సంబంధించిన విధివిధానాలు, నిబంధనలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. అమల్లోకి వచ్చాక త్వరలోనే హైడ్రా పేరిట స్వయంగా నోటీసులు ఇస్తామన్నారు. హైడ్రా పేరుతో పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామని, వీటిలో ప్రజలు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఇప్పటివరకు తమ విచారణలో తేలిన అవినీతి అధికారులపై కేసులు నమోదు చేస్తామన్నారు.హైదరాబాద్లో చెరువులను ఆక్రమించిన వారి గుండెల్లో హైడ్రా దడ పుట్టిస్తోంది. హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీని రాష్ట్ర ప్రభుత్వం జులై 19న ఏర్పాటు చేసింది. హైదరాబాద్ పరిధిలోని చెరువుల సంరక్షణ, విపత్తుల నిర్వహణ, క్రీడా మైదానాలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ వంటివి హైడ్రా బాధ్యతలు. చెరువుల ఎఫ్ టి ఎల్ లో, బఫర్ జోన్ పరిధిలోని నిర్మాణాలను ప్రస్తుతం హైడ్రా కూల్చేస్తోంది.

## మహిళాలోకం నిద్ర లేచింది.

మంచి నీళ్లు రావడం లేదని.
కెసిఆర్ పది ఏళ్ళ పాలన లో ఎన్నడూ రోడ్డు ఎక్క లేదు
రామారెడ్డి. ప్రజాగొంతుక ఆగస్టు 28.24.



కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రం లో ఉదయం పూట నీళ్లు రావడం లేదని మహిళలు రోడ్డు పై ఖాళీ నీళ్ల బిందెలతో. ధర్నా నిర్వహించడం జరిగింది కెసిఆర్. సార్ పాలన లో ఎన్నడూ కూడా రోడ్డు ఎక్కలేదని మహిళలు తెలిపారు

## అక్రమ సంపాదనకు పాల్పడుతున్న అధికారిపై ఏసీబీ దాడులు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు28



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలంలోని ఊట్ల గ్రామపంచాయతీ పరిధిలో అక్రమ వెంచర్ అక్రమ నిర్మాణ లకు సపోర్ చేస్తూ మండల పరిషత్ అధికారి లక్షలు దోచుకుంటున్నారని ఆరోపించిన మండల ప్రజలు అక్రమ సంపాదన కోసం ఆశపడి ప్రభుత్వ ఆదాయం నికి గండి కొడుతున్న అధికారిపై ఏసీబీ దాడులు చేయాలి. మండల ప్రజలు డిమాండ్ చేశారు. ఓ అధికారి చేసిన అక్రమాలపై ఇప్పటికే ఏసీబీ అధికారులకు చిట్ట అందిస్తున్న మండల నాయకులు మండల ప్రజలు తెలిపారు

## గీతా సారాంశాన్ని నేటి సమాజానికి ఒక మార్గదర్శిగా ముందే తెలిపిన భగవానుడు శ్రీకృష్ణుడు రథోత్సవంలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్



ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 28

పటాన్చెరు నియోజికవర్గం పటాన్చెరు పట్టణంలోని గోకుల్ నగర్ కాలనీలో శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని భక్తుడు జలగరి ఎట్టయ్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన శ్రీకృష్ణ రథయాత్రకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై రథయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్ కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి పూజలు నిర్వహించి శ్రీకృష్ణ రథయాత్రను నీలం మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు తత్వ జ్ఞానాన్ని అందించిన భగవానుడు శ్రీకృష్ణుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సపనదేవ్,టప్పా కుమార్, దేవరాజ్,మాణిక్యం,శ్రీరాములు, గడ్డం శ్రీనివాస్,రవి,వెంకటేశ్,శ్రీను,రాజు, సాయి రాజ్, సాయి, లక్ష్మి,సునంద,తదితరులు పాల్గొన్నారు

## వివాహానికి ఆర్థిక సాయం అందజేసిన మాజీ జెడ్పిటిసి.

ప్రముఖ సంఘ సేవకులు పబ్బ మహేష్ గుప్తా.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 28 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం, పోతుల బొగుడ గ్రామానికి చెందిన కొలిచెల్మ నర్సింలు లక్ష్మి దంపతుల కుమార్తె వివాహానికి,5000 వేల రూపాయలు ఆర్థిక సాయం, నిత్యవసర సరుకులు అందజేసిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా,తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మాట్లాడుతూ, ప్రతి ఒక్క ఆడపడుచు వివాహానికి, నాకు తోచిన సహాయ సహకారాలు ఎల్లవేళలాఅందజేస్తానని,అన్నారు. ఈ కార్యక్రమంలో,పత్రాల ప్రశాంత్ గౌడ్,పత్రాల పెంట గౌడ్,నాగరాజుగౌడ్, కుమ్మరి నర్సింలు, చాపల నర్సింలు గౌడ్, వెంకటేష్, అశోక్,నెల్లూరు, తదితరులు పాల్గొన్నారు.



# హైడ్రా వ్యవస్థను అన్ని జిల్లాలకు,పట్టణాలకు విస్తరింపజేయాలి

ప్రజా గొంతుక న్యూస్‌ప్రతినిధి/ములుగు:



చెరువులు,కుంటల పరిరక్షణే ధ్యేయంగా హైడ్రా వ్యవస్థను ఏర్పాటు చేయడం శుభ పరిణామమని,ఈ అంశంలో సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు,పూర్తి మద్దతు తెలుపుతున్నామని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య అన్నారు. ఈ వ్యవస్థను జిల్లాలోని అన్ని పట్టణ కేంద్రాలకు విస్తరింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నగరాల అస్తవ్యస్త నిర్మాణంతో చెరువులు,నాళాలలో వెలసిన అక్రమ నిర్మాణాల వల్ల నగర పర్యావరణ వ్యవస్థను ధ్వంసం చేయడం ద్వారా వరదలు వంటి పెను విపత్తులకు కారణమవుతుందని అన్నారు. రాష్ట్రంలో చాలాచోట్ల చెరువులు,కుంటలు,నాళాలు అక్రమణలకు గురయ్యాయని ఈ అక్రమణలకు అడ్డుకట్ట వేయాలంటే హైడ్రా లాంటి స్వతంత్ర వ్యవస్థ రాష్ట్రంలోని అన్ని పట్టణాలకు విస్తరింపజేయాలని అన్నారు. చట్ట వ్యతిరేకంగా అనుమతులు ఇచ్చిన అధికారులను వాటి వెనుక ఉన్న రాజకీయ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా తాను మరణం అంచుల దాకా వెళ్లి వచ్చానని,దేవుడి దయతో బతికానని అన్నారు. చెరువులను కాపాడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న సంకల్పం చాలా గొప్పదని విజయవంతం అయితే చరిత్రలో నిలుస్తారని అన్నారు. వారి సంకల్పం పూర్తి కావాలని ఆకాంక్షించారు. జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ముఖ్యమంత్రి కి మద్దతు తెలియజేస్తూ త్వరలో 33 జిల్లా కమిటీల సంఘీభావ తీర్మానాలు పంపిస్తామని చెప్పారు. రాజకీయ నాయకులు,అధికారులు,కార్పొరేట్ శక్తుల ఒత్తిళ్లకు లొంగవద్దని, తీసుకున్న సంకల్పాన్ని,నిర్ణయాన్ని పూర్తిగా విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు,అధికార యంత్రంగానికి మొగుళ్ల భద్రయ్య విజ్ఞప్తి చేశారు.

## నాణ్యత లేదని గ్రామస్థుల ఆరోపణ



ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) ఆగస్టు 28/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని రామవరం గ్రామంలో సుమారు 50 లక్షలు వ్యయంతో నిర్మిస్తున్న తారురోడ్డుపై నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని రామవరం గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రామవరం ఏడవ వార్డు పరిధిలోని పాత సింగరేణి సూపర్ బజార్ మీదుగా చమన్ వరకు 50 లక్షల రూపాయ లతో నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు సంబంధించి ఇప్పటివరకు ఉన్న తారురోడ్డును తిరగ బెట్టకుండా అదే రోడ్డుపై సీసీరోడ్డు నిర్మిస్తు న్నారని తారురోడ్డు గోతులు, గుంటలు తో ఉందని వాటిని పట్టించు కోకుండా రహదారి నిర్మిస్తున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. ఇప్పటివరకు ఉన్న తారు రోడ్డుకు లెవెల్ లేకుండా అదే రోడ్డుపై ఎత్తుపల్లాలు ఉన్నప్పటికీ రహదారి నిర్మిస్తున్నారన్నారు. ఈ నిర్మాణం వల్ల కొద్దిరోజులుకే రోడ్డు ఛిద్రమయ్యే అవకాశం ఉందని అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షించి తారురోడ్డును లెవెల్ చేసి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సీసీ రోడ్డు నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి
వలిగొండ ఆగస్టు 28 ప్రజా గొంతుక ప్రతినిధి

బుధవారం వలిగొండ మండలంలోని. అరూరు గ్రామంలో లోతుకుంట స్వామి కుమారుడు మణిచరణ్ అనారోగ్య కారణాల వల్ల మరణించాడు, వారి కుటుంబానికి 5000 ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా. ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి అందజేశారు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, జనరల్ సెక్రటరీ కోడితల కరుణాకర్,దమెర అంజయ్య , జకిడి నర్సిరెడ్డి, కొప్పుల బాల రాజు,బుర్ర శ్రీ శైలం, మహేష్,%ఖ%.మధు ,%ష్ట్ర%.సీను,కాదరి నరేష్, వేముల ఎట్టయ్య, ఎర్ర సాయి,మాటురి మెగులయ ,రెబస్ నరేష్, బ్రహ్మయ్య చారి, కోపుల దాసు, నల సత్తయ్య జినుకల బాల నరసింహ, వేముల నరసింహ, ఎర్ర శ్రీను బాసానిశీనివాస్, మరి ముత్యాలు %ఎ%.సాయిలు %దీ%.అంజయ,మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రభుత్వం ఇచ్చిన ఓల్డ్ పెన్షన్ స్కీమ్ హామీ నీ నెరవేర్చాలి : తపస్



మెదక్ జిల్లా తపస్ ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ డిమాండ్.
నిజాంపెట్ 28/08/24

నిజాంపెట్ మండలంలోని నిజాం పెట్, నంది గామ, కల్వకుంట, నందగోకుల్, నస్కల్,చెల్మెడ, రాం పూర్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మెదక్ జిల్లా తపస్ ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఇచ్చిన సి పి ఎస్ ను రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఇస్తాం అన్న హామీని నిలబెట్టుకోవాలి అని,ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డి ఏ లను మంజూరు చేయాలి అని, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, బిల్లులు మరియు మెడికల్ బిల్లులు వెంటనే చెల్లించాలని,పారిశుద్ధ్య కార్మికులను వెంటనే నియమించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ నిజాం పెట్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఉమ్లా నాయక్, రాజశేఖర్,ఉమా మహేశ్వర్,ప్రవీణ్,క్రిష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతమైన లక్ష్య లను అలవార్చుకోవాలి.

జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్
గర్గుల్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన. కలెక్టర్.
ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు. 28.24.

కామారెడ్డి 28 ఆగస్టు 2024.

వైజ్ఞానిక దృక్పథాన్ని అలవర్చుకొని ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ విద్యార్థులకు ఉద్బోధించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి మండలంలోని గర్గుల్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో సంభాషించారు. విద్యార్థుల పాఠ్యాంశాల పై పలు ప్రశ్నలు వేసి, వారి సమాధానాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అటల్ టింకరింగ్ ల్యాబ్ ను పరిశీలించి మండలంలోని విద్యార్థులందరు షెడ్యూల్ ప్రకారం వినియోగించుకునే విధంగా ప్రణాళిక రూపొందించాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని కలెక్టర్ ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జడ్పీ సీఈఓ చందర్ నాయక్, డిఆర్డిఓ సురేందర్, ఎంఈఓ పంచాయతీ సెక్రెటరీ తదితరులు ఉన్నారు.




# సంక్షేమ హాస్టళ్ళ సంరక్షణబివిద్యారంగ పరిరక్షణకై ఎస్ఎఫ్ఐ పోరు యాత్ర




ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి - ఖమ్మంపాటి శంకర్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

సెప్టెంబర్ 2నుంచి 6వరకు జరిగే ఎస్ ఎఫ్ ఐ మోటర్ సైకిల్ యాత్ర ను జయప్రదం చేయండి .ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్నల్లగొండ. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సంక్షేమ హాస్టల్లో సంరక్షణ ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కై ఎస్ఎఫ్ఐ పోరు యాత్ర కరపత్రం విడుదల చేయడం జరిగింది.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2 నుండి 6 వరకు జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో కస్తూరి పాఠశాల గురుకులాలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరు యాత్ర నిర్వహిస్తుందన్నారు. ఈ పోరు యాత్ర సెప్టెంబర్ 2న మునుగోడు నియోజకవర్గం చండూరు లో ప్రారంభమై నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 27 మండలాల్లో యాత్ర కొనసాగుతుందన్నారు. ఎస్ఎఫ్ఐ పోరు యాత్రలో ముఖ్యంగా గత రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్లో ఉండే విద్యార్థులకు మరియు గురుకుల విద్యార్థులకు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ యొక్క పోరు యాత్ర నిర్వహిస్తున్న అన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని అన్న మాటలు నీటీ మూటలుగా మారిపోతున్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి సంక్షేమరంగంపై సవతి తల్లి ప్రేమ చూపించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా రంగం పై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్ సి ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు గురుకుల పాఠశాల విద్యార్థులు రోజుకు 33 రూపాయల 55 పైసలతో మూడు పూటల భోజనం ఏ విధంగా సాధ్యమైతుందని అన్నారు. అంటే 7వ.తరగతి లోపు విద్యార్థులకు నెలకు 850/-రూపాయాలు 8వతరగతి నుండి 10వతరగతి విద్యార్థులకు 1050/-రూపాయలతో నెల రోజులు ఏ విధంగా భోజనం సాధ్యం అవుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు గురుకుల పాఠశాల విద్యార్థులకు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు సోంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి చేపట్ట బోయే మోటార్ సైకిల్ యాత్ర లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర వ్యాప్తంగా బకాయిలో వున్నా 8250కోట్ల స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వున్న ఏకైక యూనివర్సిటీ మహాత్మా గాంధీ యూనివర్సిటీ కీ అధిక నిధులు కేటాయించి యూనివర్సిటీ అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని యాత్ర జరుగుతుందని అన్నారు.నల్లగోండ జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్ల సంరక్షణ విద్యారంగ పరిరక్షణకై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని విద్యార్థులకు అండాగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య,నల్లగొండ డివిజన్ ఉపాధ్యక్షులు కిరణ్ మునుగోడు డివిజన్ నాయకులు సన్ని స్పందన ,మనిషా,కల్పన రాధిక స్వప్న సుందరి కవిత తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన.. .. నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



(ప్రజా గొంతుక న్యూస్) (నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి) షేక్ షాకీర్ హాలియా//నల్లగొండ జిల్లా

హైదరాబాద్: తుర్కయంజల్ పరిణయ కన్వెన్షన్ నందు కాకునూరి చంద్రకళ - వెంకటేశం గౌడ్ (డి వై ఈ ఈ.) (ఆర్ అండ్ బి)యొక్క కుమార్తె మౌనిక రామ్ - సాయి విక్రమ్ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ తో పాటు.... మాజీ ఎంపీపీ అల్లి పెద్ది రాజు యాదవ్, హాలియా పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, జయరామ్ నాయక్,తెలంగాణ ఉద్యమ నాయకులు గడ్డం సోము,వ్యాపార వేత్త జంపాల దుర్గా రావు చౌదరి,తిరుమలరావు,కోకిల కృష్ణ రెడ్డి,రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారి విచారణ తప్పుడు రిపోర్ట్.పాయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/చర్ల మండలం



భద్రాద్రికొత్తగూడెం జిల్లా చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినిలను అసభ్యంగా వేదిందించిన లెక్చరర్ పై సెలవు దినం రోజున విచారణ చేపట్టిన నోడల్ అధికారి ఆ విచారణ తప్పుడు రిపోర్ట్ గా పరిగణనలోకి తీసుకొని ఉన్నతమహిళా అధికారులు విద్యార్థినిలను విచారణ చేపట్టాలి అని డిమాండ్ భద్రాచలం ఐటీడీఏలో మానవహక్కుల సంఘము జిల్లా అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్ అధ్యక్షత జరిగిన సమావేశంలో రాష్ట్ర గోండ్వాన సంక్షేమ పరిషత్ అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ సెలవు దినం రోజు ఆగమేఘాల మీద వెళ్లి నోడల్ అధికారి తూతూ మంత్రంగా ప్రైమరీ విచారణ చేపట్టి వారికి అనుకూలంగా ఉన్న విద్యార్థుల ను పిలిపించు కొని తదుపరి రిపోర్ట్ ఆర్జెడి కి పంపనున్నారుఅని .కళాశాల వర్కింగ్ సమయంలో ఆదివాసీ విద్యార్థినిలు అందరూ వుండే సమయంలో చేయవలసిన విచారణ ను చేయకుండా లెక్చరర్ ను కాపాడే ప్రయత్నం చేస్తున్నట్లు మా యొక్క విచారణలో తేటతెల్లమైందని అన్నారు కొంత మంది పిల్లలను పిలిపించుకొని వారినుండి సంతకాలు సేకరించుకొని సెలవు రోజున హుటాహుటిన మహిళా అధికారులు లేకుండా మహిళా విద్యార్థులను స్థానిక కళాశాల లో వుండే మహిళా లెక్చరర్ల చేతనే విచారణ జరిపి రిపోర్ట్ తీసుకొని ఉన్నత జిల్లా పంపించే అధికారి ఆర్జెడి అధికారి పంపించేరిపోర్ట్ ను తప్పుడు రిపోర్ట్ గా నే భావించాలి అని ఈ సందర్భంగా తెలిపారు.

# మహేశ్వరం ఆర్టీసీ డిపో మేనేజర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మి సుధా



టీఎంయూ యూనియన్ తరపున ఘన స్వాగతం
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28 చిక్కిరి శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం ఆర్టీసీ డిపో మేనేజర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి లక్ష్మీ సుధాకి టి ఎం యు యూనియన్ తరపున స్వాగతం పలకడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా డిపో సెక్రటరీ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ జితేందర్, అత్తర్ పాషా డిపో ప్రెసిడెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ, శీను, ఆర్ పి నాయక్, ప్రభాకర్, లోకేష్, రమేష్, నరేందర్,మరియు ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది

# గర్గుల్ పల్లె దవఖానా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించిన. కామారెడ్డి జిల్లా కలెక్టర్.




ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతి నిధి ఆగస్టు. 28.24.

కామారెడ్డి 28 ఆగస్టు 2024. హెడ్ క్వార్టర్స్ మెయింటైన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి మండలంలోని గర్గుల్ పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని ఆకస్మికంగా సందర్శించారు పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరంలో గల ఓపి, రక్త పరీక్షల ల్యాబ్ మరియు ఫార్మసీ సంబంధించిన వాటిని తనిఖీ చేశారు. ఆస్పత్రి పరిసరాలలో పరిశుభ్రత కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హాజరు వివరాలపై వాకబు చేసి ప్రస్తుత వర్షాల నేపథ్యంలో ప్రజలపై సీజనల్ వ్యాధులు ప్రభావం అధికంగా చూపుతాయని జ్వర పీడిత సర్వే పగడ్బందీగా నిర్వహించి సీజనల్ వ్యాధులపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వైద్యాధికారులు, ఏం. ఎల్ హేచ్. పి.ఏఎన్ఎం మరియు ఆశాలు ప్రతి ఒక్కరి ఆరోగ్య సంరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని మరియు వైద్య సిబ్బంది హెడ్ క్వార్టర్స్ మెయింటైన్ చేస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# బోనాల ఉత్సవాలకు విరాళం అందచేసిన నవీన్ గుప్త .

శివంపేట. ప్రజాగొంతుక న్యూస్, ఆగస్టు 24:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, పాంబండ గ్రామంలో జరిగే గరిగెళమ్మ జాతర ఉత్సవాలకు 10,000 వేల రూపాయల విరాళాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మైసయ్య యాదవ్ మరియు ఎక్స్ సర్పంచ్ శివులు కు అందచేసిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియోయర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త .ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారాల గణేష్ , ప్రభులింగం గౌడ్ , ఇసుగారి అరుణ్ , వర్రే మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ మహిళల కు క్షమాపణ చెప్పి, ఎమ్మెల్సీ కవిత తెలంగాణలో అడుగు పెట్టాలి.

కామారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి. డిమాండ్
ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. ఆగస్టు. 28.24



లిక్కర్ స్కామ్ లో అరెస్టయి బెయిల్ పై విడుదల అయినంత మాత్రాన కేసు గెలిచినట్టే? ఎమ్మెల్సీ కవిత నూ కోర్టు నిర్దోషిగా ప్రకటించింద? ఎందుకు ఈ సంబరాలు? తెలంగాణ మహిళ పరువు ప్రతిష్టలను దేశ రాజధానిలో దిగజార్చిన, బతుకమ్మగా చెప్పుకునే కవిత.తెలంగాణ మహిళా లోకానికి క్షమాపణ చెప్పి తెలంగాణలో అడుగు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఏర్పాటుచేసిన ఉద్యమ పార్టీ, రాజకీయ పార్టీగా మారి కోట్ల రూపాయలు దోచుకొని, అవి సరిపోవటం లేదని టిఆర్ఎస్ పార్టీని, దేశంలో దోచు కొనడానికి బి ఆర్ ఎస్ పార్టీగా పేరును మార్చి దేశాన్ని దోచేశారు. ప్రజలు వీటన్నిటిని గమనించి, అసెంబ్లీ ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠం చెప్పారు. అయినా మీ అక్రమాలు, అవినీతి, దొర అహంకార బుద్ధి తగ్గకపోవడంతో, పార్లమెంట్ ఎన్నికల్లో మీ బి ఆర్ ఎస్ ఉనికి లేకుండా చేసిన మీకు బుద్ధి రావటం లేదు. తెలంగాణ ఉద్యమానికి ముందు, మీ ఆర్థిక పరిస్థితి ఏంటో ప్రజలకు తెలుసు, నేడు దుబాయ్ లో బూజు ఖలీఫా టవర్లో విలాసవంతమైన బిల్డింగ్ను కొనుగోలు చేయడం మీ అవినీతికి నిదర్శనం. ప్రజలు తెలంగాణను తెచ్చుకున్నది నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకుంటే, రాష్ట్రం ఏర్పడిన తర్వాత గద్దల లాగా మీ కుటుంబ సభ్యులు రాష్ట్రాన్ని దోచేసింది.

# వధూవరులను ఆశీర్వదించిన.



మైనార్టీ నాయకులు అబ్దుల్ రావుఫ్
వలిగొండ ఆగస్టు 28 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ.మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన వలిగొండ మండల మాజీ వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నరసింహ కూతురు వివాహం చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఎస్ ఎం ఆర్ గార్డెన్ లో జరిగిన వివాహ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ రావుఫ్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు ఈవివాహ వేడుకల్లో సూర్య రిపోర్టర్ వలి. వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



ప్రజా గొంతుక న్యూస్

ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం ( హాలియా మున్సిపాలిటీ )

నల్లగొండ జిల్లా: నాగార్జునసాగర్ నియోజకవర్గం.అనుముల మండలం, వీర్లగడ్డ తండ లో తండ వాస్తవ్యులు,క్వాలిటీ కంట్రోల్ (యస్ ఈ), క్రీ..శే దేపావత్ లచ్చిరాం నాయక్ ప్రథమ వర్ధంతి సందర్భంగా,వారి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న.నల్గొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఇట్టి కార్యక్రమంలో

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాబురావు నాయక్, ఉమ్మడి అనుముల మండలం మాజీ ఎంపీపీ అల్లిపెద్దిరాజు యాదవ్, తాజా మాజీ సర్పంచ్ సంధ్య రాము నాయక్, బిఆర్ఎస్ నాయకులు మనాది పురుషోత్తం యాదవ్,బి.ఆర్.యస్ పార్టీ హాలియా పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, తండావాసులు నాగేందర్ నాయక్, సర్దార్ నాయక్, మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిలు లక్ష్యంతో చదువుకొని ఒకరిపై ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడాలి



జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ సహజాది
వనపర్తి జిల్లా : ప్రజా గొంతుక

అమ్మాయిలు లక్ష్యంతో చదువుకొని ఒకరిపై ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడాలని జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ సహజాది ఉద్బోధించారు. మంగళవారం వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా ఉదయం పట్టణంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు, విద్యార్థుల నమోదు పరిశీలించి విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అమ్మాయిలు ఎందులోనూ తక్కువ కాదని, ఏ సమస్య వచ్చిన ఇంకొకరిపై ఆధారపడకుండా ధైర్యంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఉద్బోధించారు. అది పాఠశాల నుండే ప్రారంభం కావాలని, ఏమైన సమస్యలు ఉంటే ధైర్యంగా ప్రశ్నించాలని సూచించారు. అందుకు తన జీవిత అనుభవాలను ఉదాహరణగా తెలియజేశారు. తాను నిరుపేద కుటుంబం నుండి వచ్చానని, మహిళల హక్కులు, మహిళా సాధికారత కొరకు కృషిచేయడం జరుగుతుందన్నారు.మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల భవనం శిథిలావస్థలో ఉందని సాధ్యమైనంత త్వరగా ఇక్కడి నుండి మార్చాల్సిన అవసరం ఉందని ఆర్.ఎల్.సి. కిరణ్మయిని ఆదేశించారు.ఆర్డీఓ పద్మావతి, డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్.ఎల్.సి. కిరణ్మయి, ప్రిన్సిపాల్ సౌమ్య , జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హవిల రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి

కామ్రేడ్ కోడెం స్వామి ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :




రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ బ్యాంకర్లు కొత్త మెలకలు పెట్టడం ఇది ఎక్కడ విడ్డూరమని రేషన్ కార్డు ఉంటేనే బ్యాంకు రుణమాఫీ వర్తిస్తది అనడం విడ్డూరమని సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ కోడెం స్వామి మండిపడ్డారు ఈ సందర్భంగా బుధవారం పొత్కపల్లి ప్రెస్ భవన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,, పది సంవత్సరాలపాటు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేని రేషన్ కార్డులు ఇప్పుడు ఎలా ఇస్తారు అవి ఎక్కడ నుండి వస్తాయి కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రకటించి రుణమాఫీ రేషన్ కార్డు లింక్ పెట్టడం సరి అయిన పద్ధతి కాదని ఇది కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేయడమే తప్ప దీని ఉద్దేశం ఇంకేమీ లేదని మండిపడ్డారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మహిళలకు 2500 ఇందిరమ్మ ఇండ్లు వెంటనే పేద ప్రజలకు అందించాలని అన్నారు కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల వెంట ఉండి ఎంతటి పోరాటమైన చేస్తారని అన్నారు అదేవిధంగా మూడోసారి కేంద్రంలో ప్రభుత్వంలోకి వచ్చిన నరేంద్ర మోడీ బడుగు బలహీన పేద ప్రజల లను అనేక ఇబ్బందులు పెడుతున్నారని అదేవిధంగా రైతులపై నల్ల చట్టాలు తెచ్చే యోచన చేస్తున్నారని దీనికి దానికి వ్యతిరేకంగా మొన్న జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సభలో తీసుకున్న నిర్ణయం సెప్టెంబర్ రెండో తారీకు జిల్లా సమీకృత కార్యాలయాలు ముందు భారీ ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని అదేవిధంగా రుణమాఫీ సందర్భంలో బ్యాంకార్లు పెట్టిన మెలకువలను ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని అన్నారు.

# వర్షం పడితే చాలు హైవే రోడ్డు జలమయం...

వాహనదారులకు ఆటంకం...
చెరువు బఫర్ జోన్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు..
పట్టించుకోని పంచాయతీ ఇరిగేషన్ అధికారులు...




ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి )ఆగస్టు 28/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి చింతల చెరువుబఫర్ జోన్ లో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానిక నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి ఏజెన్సీ చట్టం 170 యాక్ట్ ను తుంగలో తొక్కుతూ చెరువు ఆనకట్టకు అనుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారన విమర్శలు వినిపిస్తున్నాయి ధన బలం రాజకీయ పలుకుబడి ఉంటే మేము ఏం చేసినా చెల్లుబాటు ధీమాతోనే నదులు సరస్సులు చెరువులు నాళాల దగ్గరలో ఎలాంటి భవన నిర్మాణాలు చేపట్టదన్న నిబంధనలు ఉన్నప్పటికీ అవేవీ లెక్కచేయకుండా చుంచుపల్లి మండలం విద్యానగర్ పంచాయతీలో ఉన్న చింతలచెరువు బఫర్ జోన్ లో కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా సెల్యులార్ తో కూడిన బహుళహంతస్తుల కమర్షియల్ కాంప్లెక్స్ అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి ఈ పంచాయతీలో గతంలో పలువురు బఫర్ జోన్ నిర్మాణాలు చేపట్టినప్పటికీ వారికి పంచాయతీ అధికారులు ఇరిగేషన్ అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారే తప్ప వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా వారికి ఇంటి నెంబర్లు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు ప్రస్తుతం నిర్మాణాలు కొనసాగుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి అయిన చూడకపోవడం వారి ఇష్టారీతిన నిర్మాణాలు చేపడుతున్నారని ప్రచారాలు జోరుగా సాగుతున్నాయి బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణాల వల్ల చెరువుకు సంబంధించిన కాలువలు మూసుకుపోవడంతో వర్షం పడితే చాలు పక్కనే ఉన్న కొత్తగూడెం నుండి ఖమ్మం వెళ్లే హైవే రోడ్డు ఉండడంతో ఆ రోడ్డు జలమయమై చెరువులను తలపిస్తూ వాహనదారులకు ఆటంకంగా మారుతుంది లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఇల్లు నీటి మునిగి ఉండాల్సిన పరిస్థితి నెలకొంటుందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ విషయంపై కలెక్టర్ స్పందించి చెరువు బఫర్ జోన్ లో ఉన్న అక్రమంగా నిర్మాణాలు తొలగించి చెరువును లోతట్టు ప్రాంతాల్లో ఉండే వారికి శాశ్వత పరిష్కారం చేసే వారిని కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## కొత్త బస్టాండ్ లో మూత్రశాలలు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ కమిషనర్ సజ్జనర్ కు వినతి పత్రం

వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము......
వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని గద్దె ఎక్కిన సీఎం రేవంత్ రెడ్డి 6 గ్యారెంటీ లలో ఒకటైన మహిళాల ఉచిత బస్సు ప్రయాణం వల్ల రోజు రోజుకు పెరుగుతున్న మహిళలు విద్యార్థి, విద్యార్థినిల ప్రయాణాల వలన రద్దీ ఎక్కువగా ఉంధి చాలీ చాలని బస్సులు ఉండటం వల్ల ప్రయాణికులు అధిక సంఖ్యలో బస్టాండు ఆవరణలో గంటల కొద్దీ వేచి ఉంటున్నారు వారికి సరైన సదుపాయాలు కల్పించగలరు. వనపర్తి ఆర్ టి ఎస్ బస్టాండ్ ప్రారంబించినప్పటి నుంచి ముత్రశాలు అంతంత మాత్రంగానే ఉన్నాయ్ ఇప్పటి జనాభ దృశ్య వాటిని పెంచే విధంగా తగు చర్యలు వెంటనే తీసుకొని నూతన ముత్రశాలలను ఏర్పాటు చేయాలి విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక బస్సుఏర్పాటుచెయ్యాలి.ప్రయాణికులు కూర్చోడానికి ఇంకా కొన్ని సిట్లను ఏర్పాటు చేయాలిప్రయాణికులు తాగడానికి మంచినీటి వసతిని కల్పించాలిపసిపిల్లల తల్లులకు పాలు ఇవ్వడం కోసం ప్రత్యేక క్యాబిన్ లు ఏర్పాటు చెయ్యాలి గ్రామిన స్థాయిలో కొన్ని చోట్ల ఒకరిద్దరు మహిళ లు ఉండి బస్సు కోసం వేచి ఉన్న కూడా బస్సు ఆపకుండా వెళ్తున్నారు దీని కారణంగా మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. వనపర్తి డిపో నుండి తిరుపతికి బస్సు పున ప్రారంభం వెంటనే చేయాలి వనపర్తి నుండి మెట్టుపల్లి, దేవజీపల్లె, దొండాయపల్లి, మాదాపురం, బుసిరెడ్డిపల్లి, కల్వరాల వరకు గతంలో కరోనాకు ముందు ఉదయం 8:20 గంటలకు బయలుదేరేది కరోనా అనంతరం ఆ బస్సును రద్దు చేయడం వల్ల ప్రయాణికులు, విద్యార్థులు, 30 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు సమయానికి చేరుకోలేక తీవ్ర ఇబ్బందుల గురి అవుతున్నారు. కావున గతంలో లాగా తిరిగి ఆ బస్సును పునరుద్ధరించాలని కోరుచున్నాము. ఈ పై సమస్యలను వెంటనే పరిష్కరించే విదంగా చూడాలని భారతీయ జనతా పార్టీ వనపర్తి పట్టణ శాఖ తరుపున డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్ వనపర్తి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు సీతారాములు మాజీ కౌన్సిలర్ ఓబీసీ వనపర్తి పట్టణ అధ్యక్షుడు రాజనగరం నల్లబోతుల రవి కుమార్ వనపర్తి పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి దంతూజ్ నవీన్ చారి వనపర్తి పట్టణ బిజెపి ఉపాధ్యక్షుడు శంకర్ యాదవ్ పీర్లగుట్ట ఆరో వార్డు వినతి పత్రం ఇవ్వడం జరిగింది

# విద్యుత్ అమరవీరులకు సీఐటీయూ నాయకులు నివాళులు..

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28 చిక్కిరి శ్రీకాంత్



విద్యుత్ అమరవీరుల పోరాటం చిరస్మరణీయమని, బషీర్‌బాగ్ పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని... మహేశ్వరం మండల కేంద్రంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్వాల రవికుమార్ అధ్యక్షన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ హాజరై మాట్లాడుతూ....2000 సంవత్సరం ఆగస్టు 28న బషీర్‌బాగ్‌లో జరిగిన విద్యుత్ ఉద్యమ పోరాటంలో అమరులైన కామ్రేడ్ రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిల 22వ వర్ధంతి సందర్భంగా చిత్రపటాలకు బుధవారం మహేశ్వరం మండల కేంద్రంలో బీసీ కమిటీ హాల్ లో ఘనంగా నివాళులర్పించారు. విద్యుత్ చార్జీలను తగ్గించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో ఉద్యమిస్తున్న తరుణంలో ప్రభుత్వం పోలీసులతో భాష్ప వాయువును ప్రయోగించి, గుర్రాలతో తొక్కించి కాల్పులు జరపడంతో ముగ్గురు నేలకొరిగారని గుర్తు చేశారు. పెంచినవిద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకుని అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టి అనేక నిర్బంధాలను పెట్టినప్పటికీ ఆనాడు అనేక పోరాటాలు చేసిన చరిత్ర వామపక్ష పార్టీలకు ఉన్నదన్నారు. నేడు అదే రీతిలో కేంద్ర ప్రభుత్వం విద్యుత్తు సంస్కరణలపై అనుసరిస్తున్న మొండి వైఖరిని విడనాడి రైతులకు మేలు జరిగే విధంగా చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రూపుమాపి నాలుగు లేబర్ కోడులను తీసుకురావడం కార్మిక వర్గానికి అన్యాయం చేయడమే అన్నారు. పని గంటలు పెంచడం, పారిశ్రామిక రంగాల్లో యూనియన్ లేకుండా చేయడం, యాజమాన్యానికి ఉపయోగపడే కోడులు, దీనివల్ల పారిశ్రామిక రంగాల్లో పనిచేస్తున్నటువంటి వేలాది కార్మికులు నష్టపోవడమే కాక శ్రమదోపిగురవుతారన్నారు. కార్మిక వర్గానికి నష్టం కలిగించే ఈ నాలుగు కోడులు రద్దయ్యేంతవరకు... శ్రమశక్తిని నమ్ముకునే జీవనం సాగించే కార్మికులందరూ తప్పకుండా పోరాటాలు, ఉద్యమాలు చేయాలన్నారు. పారిశ్రామిక రంగంలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులందర్నీ ఏకం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తన హక్కుల కోసం నిరంతరం కార్మికులను చైతన్యం చేయాల్సిన బాధ్యత మనదే అన్నారు. వలస కార్మికులు ఈ రంగంలో పని చేస్తున్న కార్మికులందరూ ఎన్నో రకాలుగా నష్టపోవడమే కాక... వారికి ఎలాంటి ప్రయోజనం కల్పించడం లేదన్నారు. దేశంలో మహిళలపైన నిమిషానికి 30 హత్యలు, అత్యాచారాలు జరుగుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం దుర్మార్గమన్నారు. దాడులను, దౌచర్యాలను అరికట్టాల్సిన ప్రభుత్వాలు చూసి చూడనట్టు వ్యవహరించడం సమాజానికి చాలా ప్రమాదకరం. పశ్చిమ బెంగాల్లో జరిగినటువంటి ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం, హత్యపై నిరసన తెలుపుతున్న నిరసనకారులపైన అక్కడి ప్రభుత్వం లాఠీచార్జి చేయడం చాలా అన్యాయమన్నారు. హత్య కావించబడిన డాక్టర్కు న్యాయం జరిగేలా చూడాలని.. అదేరకంగా నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్, జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు, జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ జి కవిత, జిల్లా ఉపాధ్యక్షులు డి. కిషన్, జిల్లా సహాయ కార్యదర్శి వై స్వప్న, జిల్లా కమిటీ నాయకులు ఏ.శేఖర్, పెంటయ్య, ఇ. నరసింహ, సిహెచ్ బుగ్గరాములు, ప్రవీణ్, వీరయ్య, వి. శేఖర్, టి. నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీలు. సహకరించాలి



కామారెడ్డి జిల్లా కలెక్టర్. ఆశీష్
ప్రజాగొంతుక. ప్రతినిధి కామారెడ్డి 28 ఆగస్టు 2024.

నూతన ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆసీస్ సంగ్వాన్ అన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి నూతన ఓటర్ జాబితా తయారు 2025 పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ జాబితా నమోదు అనేది నియంత్ర ప్రక్రియ అని ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు మరియు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి సర్వే చేసి చనిపోయిన ఓటర్ల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించడం, ఇతర ప్రాంతాల నుంచి షిఫ్ట్ అయిన వారి పేర్లను జాబితాలో చేర్చడం, ఇతర ప్రాంతాలకు షిఫ్ట్ అయిన వారి పేర్లను తొలగించడం మరియు 1 జనవరి 2025 వరకు 18 సంవత్సరాల వయసు నిండినవారిని ఓటరుగా నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. నాణ్యత గల ఓటర్ జాబితాను తయారు చేయడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీనివాస్ రెడ్డి, కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి, ఆర్డీవోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు కిరణ్, మహమ్మద్ సర్వర్, బిజెపి పార్టీ నుండి వేణు, సంతోష్ రెడ్డి, ఏఐఎంఐఎం జఫర్ ఖాన్, టిడిపి కసిమాలి, బీఎస్పీ హరిలాల్, ఆమ్ ఆద్మీ పార్టీ లాల్ భాష తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లపై అవగాహన సదస్సు.



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

బ్రిటిష్ కాలం నుండి అమలలో ఉన్న 44 కార్మిక చట్టాలను మార్చాలని అన్ని జాతీయ కార్మిక సంఘాలు దశబ్ద కాలంగా కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేస్తున్నా నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 4 కోడ్స్ గా చేసి అమలులోనికి తీసుకరావలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించారు. త్వరలోనే అమలవుతయనే నేపద్యమంలో భారతీయ మజ్దూర్ సంఘ్ కార్మికుల అందరికీ అవగానా చట్టాలపై సందేహాల నివృత్తి చేయడానికి లేబర్ కొడ్ ల పై హవగాహన సదస్సు సెప్టెంబర్ 1న ఆదివారం ఉదయం 10.గం నుండి 4.వరకు కేశవమేమోరియల్ ఇంజినీరింగ్ కళాశాలదిపక్ మహల్ సినిమా ధియేటర్ నారాయణగూడ హైదరాబాదు నగరంలో నిర్వహించే ఈ సదస్సు కు పెద్దపల్లి జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని ఈ చట్టాల పై పూర్తిఅవగాహనతో ఉండాలని కోరుతున్నాము 4 లేబర్ కొడ్స్ లో కార్మికులకు లబ్ధి చేకూర్చే 2 కోడ్స్ లకు అనుకూలంగా మరో రెంటిని కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నందున ఆ సెక్షన్లను మార్చాలని బిఎమ్ఎస్ డిమాండ్ చేస్తుందని పెద్దపల్లి భారతీయ మద్దూర్ సంఘం జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు బుర్ల లక్ష్మీనారాయణ కంది శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్రంలోని పలు గోదాములను పరిశీలించిన చైర్మన్ రాయల

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం



కరీంనగర్, కామారెడ్డి, సిద్దిపేట లోని పలు గోదాములను రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,యండి కోర్రా లక్ష్మి సందర్శించారు.గోదాముల్లో ఉన్న నిల్వలను వారు పరిశీలించారు.గోదాముల సామర్ధ్యం తో పాటు ఎంతమంది హమాలీలు ఉన్నారు లాంటి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.గోదాముల సందర్శనకు వచ్చిన చైర్మన్ రాయల నాగేశ్వరరావు కి హమాలీలు వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.త్రాగునీటి సౌకర్యం కల్పించాలని హమాలీలు కోరగా త్వరలోనే ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చారు.తొలిసారిగా గోడౌన్ కి వచ్చిన చైర్మన్ కి గోదాము ఇంచార్జి తో పాటు సిబ్బంది శాలువా తో ఘనంగా సన్మానించారు.అనంతరం నాగేశ్వరరావు గోదాము ఆవరణలో మొక్కలు నాటారు.ఈకార్యక్రమంలో జనరల్ మేనేజర్స్ తదితరులు పాల్గొన్నారు..

# ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యంగా ఉంటేనే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలుగుతాము

లయన్స్ క్లబ్ రామగుండం వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు
పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపిఎస్.,
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



రామగుండము పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో ఉచిత హెల్త్ క్యాంప్ ను లయన్స్ క్లబ్ రామగుండం వారి సౌజన్యంతో పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) హెల్త్ క్యాంపును ప్రారంభించి, ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ,,అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ విధులు నిర్వహిస్తూ దుమ్ము, దూళి, వెహికల్ పొల్యూషన్ కి గురి కావడం జరుగుతుంది అని అన్నారు. కావున ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, అధికారులు, సిబ్బంది ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు దినచర్య, జీవన విధానం మిగతావారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, ఇందుకుగానూ మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా బారినపడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని మనం తీసుకునే అన్ని రకాల ఆహార పదార్థాల విషయం లో జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో కలవని 40 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ప్రతి మూడు నెలలకు ఒకసారైనా మన ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించి మందులు వాడే దానికంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిదని సూచించారు. వైద్య సేవలు అందించిన డాక్టర్లకు, మరియు ముఖ్యంగా వైద్య శిబిరాన్ని నిర్వహించడంలో ఉదారత చూపిన లయన్స్ క్లబ్ వారికీ పోలీస్ కమిషనర్ కృతజ్ఞతలు తెలిపినారు సిబ్బంది కి కంటి టెస్ట్, డెంటల్ సమస్యలు, ఆర్థోపెడిక్,బీపీ, షుగర్, ఈసీజీ, అనుభవజ్ఞులైన డాక్టర్లచే వైద్యపరీక్షలు నిర్వహించారు.పోలీసు అధికారులు సిబ్బంది 300 మంది వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగినది. సిబ్బంది ఆరోగ్యం మరియు సంక్షేమం పట్ల సిపి తీసుకుంటున్న శ్రద్ధ విశేషమైనదని, ఉచిత మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేసినందుకు అధికారులు, సిబ్బంది సిపి కి ధన్యవాదాలు తెలిపినారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సురేంద్ర, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్, ఆర్ఐ లు దామోదర్, మధు, శ్రీనివాస్, సంపత్, వామన మూర్తి లు, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, జోన్ చైర్మన్ కె రాజేందర్. సెక్రటరీ ఎల్లప్ప, ట్రెజరర్ గోవర్ధన్ రెడ్డి, డాక్టర్స్ కె. లక్ష్మి ప్రసాద్ ఎండీ జనరల్ , కె. గోపి కృష్ణ, ఎమ్మెస్ , ఎం సి హెచ్ (ఉ్రలజీ ), శ్రీకాంత్ ఎం డి ఎస్ , నాగి రెడ్డి ఎమ్మెస్ ఆర్థో, దుర్గ ప్రసాద్, ఎమ్మెస్ ఆర్తో, మల్లికార్జున్ ఎండీ డెంటల్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లగుంట పోచ లింగం మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, హోంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్.,
టాక్టీస్, ఫీల్డ్ క్రాఫ్ట్ మరియు మ్యాపింగ్ పై శిక్షణ
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ఆదేశాల మేరకు విపత్కర పరిస్థితులలో శత్రు మూకలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మావోయిస్టు కార్యకలాపాలను జరగకుండా నిరోధించేందుకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో మావోయిస్టు ప్రభావిత ప్రాంత పోలీస్ స్టేషన్ పరిధిలో పని చేస్తున్న ఎస్ఐ లకు టాక్టీస్, ఫీల్డ్ క్రాఫ్ట్ మరియు మ్యాపింగ్ పై పూర్తి అవగాహనా కొరకు ఒక్కరోజు బుధవారం నా ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం 06 గంటల వరకు నిష్ణాతులైన అర్మడ్ రిజర్వుడు అధికారుల చేత ఎస్ఐ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ,,మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ, వారి కదలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మావోయిస్టు సరిహద్దు ప్రాంతాల్లో వారు ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడకుండా వారిని నివారించాలని తెలిపారు. ఫిజికల్ ఫిట్నెస్, ఆయుధ వినియోగం, అంబుష్, వెహికల్ అంబుష్, టాక్టికల్ మూమెంట్, పోలీస్ స్టేషన్ పరిధిలో ని ప్రాంతం మ్యాప్ పై పూర్తి అవగాహనా కలిగి ఉండాలి,అవసరాన్ని బట్టి అనుసరించాల్సిన టాక్టికల్ ఆపరేషన్స్ వ్యూహం లో మెళకువలతో పరిస్థితులకు అనుగుణంగా ఎలా వ్యవహరించాలి అన్నారు. ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిపి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సురేంద్ర, ఆర్ ఐ ఆపరేషన్స్ , శ్రీనివాస్, ఆర్ఐ అడ్మిన్ దామోదర్, ఆర్ఎస్ఐలు ప్రవీణ్ వెంకటేష్, అనిల్, హెడ్ కానిస్టేబుల్ అంజయ్య శిక్షణ తరగతులు తీసుకోవడం జరిగింది.

# పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారణ.....

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష త్రాగు నీటి లీకేజీలను ఎప్పటికప్పుడు అరికట్టాలిప్రణాళిక ప్రకారం గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :






మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మాత్రమే సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి సెంటర్, వైరల్ జ్వరాలకు గురైన బాధితుల ఇండ్లు, కటికనపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రైతు వేదిక, మల్లాపూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, ధర్మారం తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో మండలంలో చేపట్టాల్సిన పారిశుధ్య చర్యలు, త్రాగునీటి సరఫరా, ప్రజారోగ్యం, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు, రేషన్ సరఫరా, ఇందిరా మహిళా శక్తి మొదలగు పలు అంశాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ప్రతి ఇంటి నుంచి రోజు చెత్త సేకరించి, దానిని సెగ్రిగేట్ చేయాలని అన్నారు. గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా సజావుగా ఉండేలా పర్యవేక్షించాలని, ఎక్కడైనా వచ్చే నీటి లీకేజీలు వంటి సమస్యలను సంబంధిత అధికారులతో సమన్యాయం చేసుకుంటూ వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వైరల్ జ్వరాలు, డెంగ్యూ జ్వరాల వ్యాప్తి అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీరు నిల్వ ఉండటం వల్ల వచ్చే ప్రమాదాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. గ్రామాలలో అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు మొదలగు సిబ్బంది ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. రెగ్యులర్ గా ఫాగ్గింగ్ నిర్వహించాలని, మురికి కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు. గ్రామంలో వన మహోత్సవం కింద నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో ఫ్యాన్, కుర్చీ విద్యుత్ సరఫరా లైట్లు మొదలగు మౌలిక వసతుల కల్పన చేయాలని కలెక్టర్ సూచించారు.ధర్మారం మండలం పరిధిలో ఉన్న గ్రామాలలో పెండింగ్ ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు సెప్టెంబర్ 30 నాటికి పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో ఉండే విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అవసరమైన చోట నూతన విద్యుత్ లైన్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.గ్రామాలలో ఎక్కడ డార్క్ ఏరియా ఉండకుండా స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, మహిళా స్వశక్తి సంఘాలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద అందించే రుణాలను సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశ లత, మండల ప్రత్యేక అధికారి , పంచాయతీరాజ్ శాఖ డీఈ , మిషన్ భగీరథ డీఈ రోహిత్, ఎంపీడీవో, తహసిల్దార్ రజిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి షరతులు లేకుండా రైతుల రుణ మాఫి అందరికీ వర్తింప చేయాలి



/సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పంట రుణమాఫీ అమలు కోసం విడుదల చేసిన మార్గదర్శకాలను సవరించి వాటిలోని షరతులను ఎత్తివేసి రైతులందరికీ రెండు లక్షల రూపాయల ను మాఫీ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజు చౌటుప్పల్ సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ఆర్థిక భారాన్ని తగ్గించుకునే విధంగా కనబడుతుందని,గత ప్రభుత్వం చేసిన రుణమాఫీ కొందరికి అందడంతో ప్రజాగ్రహానికి గురైందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు.రైతులు రుణమాఫీ విషయంలో అయోమయానికి గురవుతున్నారని నిత్యం బ్యాంకుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులు రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను త్వర గతిన పరిష్కారం చూపి రైతులందరికీ న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి దుబ్బాక భాస్కర్ అఖిల మోహన్ రెడ్డి సంజీవ వందుత రామలింగం తాడూరి వెంకటేష్ బత్తుల సుధాకర్ నేనావత్ రవి తదితరులు పాల్గొన్నారు

## నాణ్యమైన త్రాగునీరు సరఫరాకు పకడ్బందీ చర్యలు...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
నీటి లీకేజిలను ఎప్పటికప్పుడు అరికట్టాలి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:





మిషన్ భగీరథ ద్వారా జిల్లాలోని పరిధిలో జనావాసాలకు నాణ్యమైన త్రాగునీరు సరఫరాకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. మిషన్ భగీరథ, ఇతర త్రాగు నీటి వనరుల ద్వారా జిల్లాలోని జనావాసాలకు త్రాగు నీటి సరఫరా చర్యలు, నీటి శుద్ధి ప్రక్రియ, నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షల నిర్వహణ వంటి అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రతి గ్రామానికి, జనావాసానికి ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా అవసరమైన మేర శుద్ధి చేసిన బల్క్ త్రాగునీరు సరఫరా పకడ్బందీగా జరగాలని గ్రిడ్ అధికారులను ఆదేశించారు. గ్రామాలకు సరఫరా చేసే త్రాగునీటి నాణ్యత అంశంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి రోజూ గ్రామాలలో సరఫరా చేసే త్రాగునీరు నాణ్యతను ల్యాబ్ లో పరీక్షించి రిపోర్ట్ రికార్డు చేయాలని అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలలు తనిఖీ చేసి, అక్కడ అవసరాల మేర నీరు సరఫరా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని గ్రామాలు, ఇతర జనాలకు సరఫరా అవుతున్న మిషన్ భగీరథ బల్క్ నీటిని ప్రతి ఇంటికి అందించేలా ఇంట్రా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సరఫరాలో నీటి లీకేజీలు మొదలగు ఇబ్బందులు ఏర్పడితే అందుబాటు నిధులతో మరమ్మత్తు పనులు త్వరితగతిన చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్ రావు, ఇంట్రా ఈఈ శ్రీనివాస్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైన తక్కెళ్ళపల్లి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి
వరంగల్ జిల్లా నెక్కొండ మండలం
ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు

వరంగల్ హరిత కాకతీయ లో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కామ్రేడ్ తక్కల్లపల్లి శ్రీనివాసరావు ని ఘనంగా ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కందిక చెన్నకేశవులు గన్నారపు రమేష్ ఆధ్వర్యంలో పుష్ప బుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూవిద్యార్థి దశలోనే ఉద్యమాల జెండాను భుజాలపై ఎత్తుకొని పొత్తిళ్లలో పిడికిలి బిగించి నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు శ్రమించే శ్రామికుడు బడుగు బలహీన వర్గాల పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎర్రబావుటాను ఎగిరేసిన తక్కల్లపల్లి శ్రీనివాసరావు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా సంతోషకరమైన విషయమని భవిష్యత్తులో పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపేందుకు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని కార్మికులు కర్షకులు కోరుకుంటున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు పనస ప్రసాద్, జిల్లా రాష్ట్ర నాయకులు గూంపెల్లి మునీశ్వరుడు, సంగిలేందర్, గుండె బద్రి, మియాపురం గోవర్ధన చారి, జాన్ పాల్, విక్టోరియా, సుమలత, తదితరు పాల్గొన్నారు



## గైనకాలజి స్పెషలిస్ట్ డాక్టర్ అయేషా ఉస్మాన్ ను సస్పెండ్ చేసిన

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేస్తే కఠిన చర్యలు...
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేసే ప్రభుత్వ వైద్యుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో డిప్యూటీ సివిల్ సర్జన్ గైనకాలజి స్పెషలిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అయేషా ఉస్మాన్ గత 8 నెలల నుంచి విధులకు సరిగ్గా హాజరు కాకుండా, ముందస్తు అనుమతి లేకుండా సెలవులు వినియోగించుకోవడం గమనించామని, గత 8 నెలలో ఆ డాక్టర్ ఒక రోజు కూడా రెసిడెంట్ డాక్టర్ గా 24 గంటల డ్యూటీ నిర్వహించలేదని తెలిపారు. ఎమర్జెన్సీ సేవలలో విధులు నిర్వహించే వైద్యురాలు విధుల పట్ల చూపుతున్న నిర్లక్ష్యాన్ని పరిగణలోకి తీసుకుంటూ డిప్యూటీ సివల్ సర్జిన్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ గైనకాలజిస్టులు వారికి కేటాయించిన డ్యూటీ సమయంలో ఆస్పత్రులలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ఆసుపత్రులలో డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే వైద్యుల పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## హుజూర్ నగర్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హుడ్రా) ఏర్పాటు చేయాలి



ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్

హైదరాబాదులో ఏర్పాటు చేసిన హైడ్రా(హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) లాంటి వ్యవస్థ మాదిరిగా హుజూర్నగర్ మున్సిపాలిటీలో హుడ్రా(హుజూర్ నగర్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) ను ఏర్పాటు చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు సోమగాని నరేందర్ గౌడ్ మరియు ప్రజా కళాకారుడు బాదే నరసయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలో స్థానికంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, హుజూర్ నగర్ మున్సిపాలిటీ లేదా హుజూర్ నగర్ పట్టణ రెవెన్యూ పరిధిలో చెరువులు, కుంటలు,ఎన్ఎస్పి కాలువ కట్టలు,నాలాలు, ఫుట్ పాత్ లు మరియు మున్సిపాలిటీ రోడ్లు ఆక్రమణలకు మరియు కబ్జాలకు గురవుతున్నాయని హైదరాబాదులో ఏర్పాటు చేసిన హైడ్రా మాదిరిగా హుజూర్ నగర్ మున్సిపాలిటీలో హుడ్రా ను ఏర్పాటుచేసి అక్రమార్కుల చెర నుండి వాటికి విముక్తి కలిగించాలని మరియు కబ్జాకోరులకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి సర్కార్ కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు దార మనోహర్, క్రాంతి, చిన్న రామయ్య మరియు జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ నాయకులు విజయరామరాజు
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




విద్యాశాఖ లోని సమగ్ర శిక్షా లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయడం తో పాటు విద్యాశాఖ లో విలీనం చేయాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ నాయకులు విజయరామరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రభుత్వం రెగ్యులర్ చేసేంతవరకు ధర్మసమాజ్ పార్టీ అండగా ఉంటుందనిహామీ ఇచ్చారు.బుధవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ఉద్యోగుల ర్యాలీకి మద్దతు ఇస్తూ, విద్యాశాఖ పరిధిలో ఉండి 15 ఏళ్ల నుండి చాలీ చాలని వేతనాల తో పనిచేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రములో 22 వేల మంది జెజివిబిలలో, ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం అందక పోగా, మరణిస్తే అంత్యక్రియలకు కూడా డబ్బులు లేక విరాళాలు సేకరించి దహన సంస్కారాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు . సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని గతంలో ప్రతిపక్ష నాయకుని హోదాలోఉన్న సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ఉద్యోగులకు భద్రత కల్పించాలి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించకపోతే . ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ సూర్యాపేట జిల్లా ప్రచార కమిటీ నాయకులు శ్రీనివాస్, రమేష్, సైదులు, భాస్కర్, నిరంజన్, నాగార్జున, పాల్గొన్నారు

## భువనగిరిలో జరుగు చైతన్య యాత్రను జయప్రదం చేయండి

సంగిశెట్టి క్రిస్టఫర్
భువనగిరి ఆగస్టు 28.ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో త్యాగాలు చేసిన ఉద్యమకారులను గుర్తించాలని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ ఒకటి ఆదివారం భువనగిరిలో తెలంగాణ ఉద్యమకారుల పోరం ఆధ్వర్యంలో జరుగు చైతన్య యాత్రను జయప్రదం చేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చైతన్య యాత్రకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా వస్తున్నందున ప్రతి ఉద్యమకారుడు తమవంతు బాధ్యతగా పాల్గొనాలని ఆయన అన్నారు. ప్రభుత్వం ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చి మరో చరిత్ర తిరగరాయాలని ఆయన అన్నారు

## నూతన గోదాం నిర్మాణ పనులకు భూమి పూజ

ఎమ్మెల్యే విజయరమణ రావు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:





పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అప్పన్నపేట ఆధ్వర్యంలో సొసైటీ సొంత నిధులతో ?20 లక్షల రూపాయలతో గోదాం నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుఅనంతరం ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించిన ప్రాథమిక వ్యవసాయ సంఘం సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..రాగినేడు గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని విడతల వారీగా గ్రామంలోని అన్ని రోడ్లను పూర్తి చేస్తామని అప్పన్నపేట ప్రాథమిక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించే గోదాం త్వరలోనే అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా పనులు పూర్తి చేసేలా చూస్తానని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని రెండు లక్షల రుణమాఫీకి కట్టుబడి ఉన్నామని రెండు లక్షల లోపు రుణం ఉన్న రైతులు అధైర్య పడవద్దని త్వరలోనే సాంకేతిక లోపాలను సరిచేసి వారికి రుణమాఫీ అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అప్పన్నపేట సింగిల్ విండో చైర్మన్ సంపత్, సంఘం సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, రాగినేడు గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శాపంగా మారిన శంషాబాద్ జాతీయ రహదారి

గవర్నమెంట్ హాస్పిటల్ గవర్నమెంట్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గవర్నమెంట్ స్కూల్స్, ప్రైవేట్ స్కూల్స్,వచ్చే విద్యార్థులు
కూరగాయల మార్కెట్ కి వచ్చే ప్రజలుకు తప్పని తిప్పలు.
ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి.
బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్ డిమాండ్
ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్ పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి పాదాచారులకు శాపంగా మారిందని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ యార్డ్ కు,గవర్నమెంట్ హాస్పిటల్,గవర్నమెంట్ ప్రభుత్వ జూనియర్, జిల్లా పరిషత్ హై స్కూల్, జిల్లా పరిషత్ బాలికల,హై స్కూల్,, మొయినాబాద్ మండలం షాబాద్ మండలం మహేశ్వరం మండలం షాద్ నగర్,, హైదరాబాద్,, పరిసరాల నుండి వచ్చి వెళ్లే క్రమంలో అనేక ప్రమాదాల బారిన పడుతూ మృతి చెందిన ఘటనలు పదుల సంఖ్యలో చోటుచేసుకున్నాయి.
పాదాచారులకు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... శంషాబాద్ విమానాశ్రయం వ్యాపారాల సముదాయాల కలిగిన పట్టణమిది. జాతీయ రహదారి దాటే క్రమంలో నిత్యం వేలాది సంఖ్యలో వాహనాలు తరచూ రాకపోకలు కొనసాగిస్తున్న తరుణంలో గతంలో అనేక ప్రమాదాల బారిన పడి వైకల్యం చెందారు మరి కొంతమంది మృత్యువాత పడ్డ ఘటనలు ఎన్నో చోటు చేసుకున్నాయి. అయినా స్థానిక ప్రజాప్రతినిధు లు నిమ్మకు నీరెత్తినట్టుగా వివరిస్తున్నారని విమర్శించారు. రద్దీగా ఉండే ప్రాంతాలలో ప్రయాణ యోగ్యంగా సురక్షితంగా ప్రయాణించేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని,కొంకరి సతీష్ జర్కొని శంకర్ మెట్టు రమేష్ బండి శ్రీను పాలేమోని మహేందర్ మెరుగు పండు మురళి సిముల శ్రీశేలం శ్రీధర్ సతీష్ %శీ%.నవీన్ లద్దు ఉదయ్ శ్రీకాంత్ శ్రవణ్ సిద్ధాంతి గ్రామస్తులుబీజేవైఎం నేత మేకల ఆనంద్, ముదిరాజ్, డిమాండ్ చేశారు.

## అంగన్వాడీలను మూడో తరగతిగా మార్చడం సమంజసం కాదు

టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం





కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): అంగన్వాడీలను ప్లే స్కూల్ గా మార్చి మూడవ తరగతి వరకు నిర్వహించాలనే ప్రతిపాదనను విరమించుకోవాలని టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం అన్నారు. ఈ సందర్భంగా పరిగి మండలంలోని సయ్యద్ మల్కాపూర్,రాఘవపూర్, రావులపల్లి,కుదావన్పూర్,నర్సయ్యగూడ,సయ్యద్ పల్లి,రాపోల్, తొండపల్లి,జాఫర్ పల్లి,తదితర పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించి ఈ విదంగా అన్నారు.అంగన్వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా తల్లిదండ్రులు గుర్తించడం లేదని అందువల్ల ఒకటి, రెండు,మూడు తరగతులను అంగన్వాడి కేంద్రాలకు అప్పగించడం అంటే ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలను మూసివేతకే దోహదపడుతుందని తెలిపారు.ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలోనే పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని పేర్కొన్నారు.ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను సెమిరేసిజెన్షియల్ పాఠశాలలుగా మార్చాలనే ప్రతిపాదనను టీఎస్ యుటిఎఫ్ స్వాగతిస్తుందనీ అన్నారు.ఎంపిక చేసిన పాఠశాలల్లో తరగతికి ఒక టీచరను,సబ్జెక్టుకు టీచర్ ను ప్రధానోపాధ్యాయులను తగిన బోధనేతర సిబ్బందిని పాఠశాలలో ఉండేలా చూడాలని సూచించారు.పాఠశాల విద్యలో సంస్కరణలు చేసే ముందు క్షేత్రస్థాయిలో ప్రధాన భాగస్వాములైన తల్లిదండ్రుల అభిప్రాయాలను కూడా పరిగణ లోకి తీసుకోవాలని అన్నారు.బడ్జెట్లో గత సంవత్సరం రెండు లక్షల 90 వేల కోట్ల బడ్జెట్ లో విద్యకు 1993 కోట్లు కేటాయించారు.ఈ సంవత్సరము రెండు లక్షల 91 కోట్ల బడ్జెట్లో 21 292 కోట్ల కోట్ల కేటాయించారు.బడ్జెట్లో విద్యకు గత సంవత్సరం కంటే 2,200 కోట్లు అదనంగా కేటాయించినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న 15 శాతంలో సగానికి మించలేదని విద్యారంగా అభివృద్ధికి ఈ కేటాయింపులు ఏమాత్రం సరిపోవని వాపోయారు.విద్యకు బడ్జెట్ పెంచాలని పలు పాఠశాలల్లో భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని అన్నారు.నూతన భవనాలు నిర్మించి టాయిలెట్లు తాగునీటి వసతులను కల్పించాలని ,జడ్పీహెచ్ఎస్ చిట్యాల పాఠశాల,రావులపల్లిపాఠశాల తరగతి గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని విద్యార్థులు,ఉపాధ్యాయులు ప్రాణభయంతో కాలం వెళ్ళదీస్తున్నారని జిల్లా,రాష్ట్ర స్థాయి అధికారులు వెంటనే స్పందించి చిట్యాల ఉన్నత పాఠశాలకు తరగతి గదులు నిర్మించాలని జిల్లా అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.వెంకటయ్య,టీఎస్ యుటిఎఫ్ పరిగి మండల అధ్యక్షులు దశరథ్,ప్రధాన కార్యదర్శి గంగాధర్,జిల్లా కమిటీ సభ్యులు జైపాల్ మరియు రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గొంతుక కవి శీర్షిక



అనుమానం-కందపద్యాలు

అనుమానము కలిగినచో
వెనువెంటనెశోధనమును పెంచగ వలెనూ
కనుగొనవలెను సమస్యకు
అనువైన జవాబువెతికి ఆలోచనతో

అనుమానము అడుగడుగున
కనిపించునుశత్రువువలె కత నడుపుతునే
అనుభవమునమిత్రుడగుచు
ముందడుగుకు నడిపెడు నీతిని నేర్పునురా..

అనుమానమనుచు వెరువకు
మనసున యోచనను నడిపి మతిగెలిపిస్తే
అనుమానము మాయమగును
అనువగు జవాబు వలచును ఆనందముగా...

అనుమానము వెంటపడిన
వెనుకడుగును వేయకుండ బెదురును వదలీ
అనువగు పరిశోధనతో
పనుపున నిజము గ్రహించువిధముతెలుసుకో...

అనుమానము బీడుపోలము
అనువయినదికాదనుకొని ఆశ వదలకూ
అనువుగ తెలివి హలముతో
కనుగొనవలె సాగురీతి కల నిజమవురా...

ఘంటసాల పెంటయ్య తెలుగు బోధకులు ఆశ్రమ పాఠశాల కొత్తపల్లి, వికారాబాద్ జిల్లా. చరవాణి :9704869335.

## లక్ష్మీ తండాలో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి,కోట మైసమ్మ తల్లి విగ్రహాల నూతన ప్రతిష్ఠాపన



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: మండల పరిధిలోని లక్ష్మీ తండాలో శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి,కోట మైసమ్మ నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా పురోహితుల వేదమంత్రోచ్ఛరణాల మధ్య యాగ శాల, హెూమం,భోగ్ భండారు, నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాట, భజన బృందాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జి,జగదీష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు,హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. తండావాసులకు ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు కల్గి సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అభయాంజనేయ స్వామి విగ్రహ దాత లునావత్ మోహన్ సింగ్, సైదమ్మ నాయక్,కోట మైసమ్మ గుడి, గణపతి,ఒంటె వాహనం,బలి పీఠం, దాత లునావత్ విష్ణు నాయక్, గుడి నిర్మాణానికి సహకరించిన వారు జాటోతు సురేష్ నాయక్, అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ లునావత్ వెంకన్న, లునావత్ రామ్ కుమార్, వినోద్, సాయి కిరణ్, జాటోతు బాబ్జి నాయక్, జాటోతు భీమ నాయక్, పాండు, గణేష్, పూల్ సింగ్, పవన్, నాగు నాయక్, లునావత్ రవి కుమార్, నందనాయక్, వెంకన్న,రవి, మాతృనాయక్, జాటోత్ రవి, చంద్రు, తదితరులు పాల్గొన్నారు

## చౌటుప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



/ఉపాధ్యాయ ఎంఎల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

ఎస్ ఎఫ్ ఐ జిల్లా సమరబేరి సైకిల్ యాత్ర ముగింపు సందర్భంగా విద్యార్థులతో స్వాగతం తెలుపుతూ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. స్థానిక మార్కెట్ యార్డులో ముగింపు సభలో ఉపాధ్యాయ ఎంఎల్సీ నర్సిరెడ్డి గారు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు అర్ ఎల్ మూర్తి మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఎనలేని పోరాటం నిర్వహిస్తుందని అన్నారు గత వారం రోజులుగా ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర బృందం విద్యారంగ సమస్యలపై 600 కిలోమీటర్లు నిర్వహించిందని అన్నారు సైకిల్ యాత్రలో పాల్గొన్న వారికి అభినందనలు తెలియజేశారు గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని అన్నారువిద్యారంగానికి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడంతో ప్రభుత్వ విద్యారంగం ఎలా బలపడుతుందని అన్నారు నిధులు లేక ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలు సమస్యలకు నిలయాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను ఉచితంగా అందించాలని అన్నారు కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను పూర్తిగా వ్యాపారం చేస్తున్నాయని అన్నారు చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అత్యవసరమని అన్నారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పోరాటం చేస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకులపై కేసులు ఎత్తివేయాలని అన్నారు ఈ సైకిల్ యాత్ర ముగింపు సభలో పాల్గొన్న వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లావుడియా రాజు, చింతల శివ, డి వై ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు బోదాస్ వెంకటేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్,ఈర్ల రాహుల్, వేముల నాగరాజు, కాసుల నరేష్, జిల్లా కమిటీ సభ్యులు తీగుళ్ల శ్రీనివాస్, ఈర్ల కార్తీక్, నరేందర్,మహేష్,సాయి నాయకులు బోదాసు నరేష్, రుద్రగోని మధు, గుడ్డేటి సూర్జిత్, బోయ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఉన్నత విద్య

2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లకు చివరి తేదీ ఆగస్టు 31
బీఆర్ఏఓయూ దృశ్య శ్రవణ మాధ్యమం పరిశోధన, అభివృద్ధి కేంద్రం డైరెక్టర్, డీన్ సామాజిక శాస్త్రం ప్రొఫెసర్ శ్రీనివాస్ వడ్డాణం



ప్రజా గొంతుక న్యూస్ సూర్యాపేట : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందిస్తుందని డాక్టర్ బీఆర్ ఓపెన్ యూనివర్సిటి దృశ్య శ్రవణ మాధ్యమం పరిశోధన, అభివృద్ధి కేంద్రం డైరెక్టర్, డీన్ సామాజిక శాస్త్రం ఆచార్య శ్రీనివాస్ వడ్డాణం తెలిపారు.బీఆర్ఏఓయు అడ్మిషన్ ప్రక్రియ ప్రచారంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ ను సందర్శించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో అందరికీ నాణ్యమైన విద్య అందుబాటులో ఉందన్నారు.డిగ్రీ, పీజీ , డిప్లమో సర్టిఫికెట్ కోర్సుల్లో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ కోర్సుల్లో ప్రవేశం పొందేందుకు ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 31 లోగా ట్యూషన్ ఫీజు చెల్లించవచ్చని చెప్పారు.రెగ్యులర్ డిగ్రీ, పీజీ, డిప్లొమా కోర్సులు చేయలేని విద్యార్థులకు, గృహిణులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారులకు, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలనుకొనే వారందరికీ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఓ వరమన్నారు. గత 44 సంవత్సరాలుగా అన్ని వర్గాల వారికి నాణ్యమైన విద్య ను అందిస్తుందన్నారు. యూనివర్సిటీ నాక్ - ఏ గ్రేడ్ ను కూడా సాధించిందని తెలిపారు.డిగ్రీ కోర్సులు సెమిస్టర్ సిస్టంలోను, పీజీ కోర్సులు ఇయర్వైజ్ స్కీంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంటాక్ట్ తరగతులతో పాటు స్టడీ మెటీరియల్ ను విద్యార్థులకు అందజేస్తున్నట్లు చెప్పారు. వివిధ వృత్తిలో పనిచేస్తూ కూడా ఓపెన్ వర్సిటీలో డిగ్రీ, పీజీ కోర్సులను పూర్తిచేసుకునే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని స్టడీ సెంటర్లలో ప్రవేశాలు పొందేందుకుగాను విద్యార్హతలు, ఫీజులు, కోర్సుల వివరాలను వెల్లడించారు. %ఘఘ.ఎతీఖశీబశీఅశ్రీఅఅవ.అఅ% లేదా %ఘఘ.ఎతీఖశీబ.ఖఏ.అఅ% వెబ్ సైట్ ద్వారా ప్రవేశాలు పొందవచ్చని పేర్కొన్నారు. యూజీ ద్వితీయ, తృతీయ సంవత్సరం, పీజీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఫీజు చెల్లించేందుకు కూడా ఈనెల 31 వరకు అవకాశం ఉందన్నారు. టీజీఎస్ పీఎస్, సివిల్స్ స్థాయి పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా పాఠ్యపుస్తకాలను రూపొందించినట్లు తెలిపారు.పూర్తి సమాచారం కోసం, సందేహాలుంటే సమీపంలోని అధ్యయన కేంద్రాల్లో సంప్రదించాలన్నారు. డిగ్రీ పూర్వ విద్యార్థులు రెండో, మూడో సంవత్సరంలో సకాలంలో ఫీజులు చెల్లించ లేకపోయిన వారు 2016-17 నుంచి 2023-24 వరకు, పీజీ ద్వితీయ సంవత్సరం 2023-24 వరకు గల పాత బ్యాచ్ల విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజులు చెల్లించవచ్చన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, సైన్ అండ్ టెక్నాలజీలలో పలు కోర్సులు రూపొందించినట్లు తెలిపారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఈ. సుధారాణి ఫోన్ ద్వారా అడ్మిషన్ల ప్రక్రియ గురించి వివరించారు. ఈ సమావేశంలో స్టడీ సెంటర్ కోఆర్డినేటర్, ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి.వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.

సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి. కొండాపూర్ ఏరియా ఆసుపత్రి కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.
వైద్య అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శశాంక. ప్రజా గొంతుక ,రంగారెడ్డి బ్యూరో:



మలేరియా,డెంగ్యూ వంటి వ్యాధులు,సీజనల్ వ్యాధులు,జ్వరాల నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక వైద్య అధికారులను ఆదేశించారు.రంగారెడ్డి జిల్లా కొండాపూర్ లోని ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ శశాంక ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బంది తోపాటు పేషెంట్లకు సంబంధించిన వార్డులను పరిశీలించారు.ప్రస్తుతం మలేరియా,డెంగ్యూ వంటి వ్యాధులు సోకి ఆసుపత్రులకు వచ్చిన వారికి సరైన వైద్యం అందించాలని, ఏరియా ఆసుపత్రి పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధులు సొకాకుండ తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని వైద్య అధికారులను ఆదేశించారు.ప్రతిరోజూ సగటున ఎంతమంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారు,వారిలో ఎంతమంది ఇన్ పేషంట్లుగా అడ్మిట్ అవుతున్నారు,డెంగ్యూ,మలేరియా,విషజ్వరాలు వంటి వాటితో ఎంతమంది ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారనే వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ఏరియా ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటున్న రోగులను పలకరించి అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు.ఏరియా ఆసుపత్రికి వైద్యం కొరకు ఎక్కడెక్కడి నుండి ప్రజలు వస్తారని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.వచ్చిన వారికి సరైన వైద్యం అందించాలని,ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత డాక్టర్లకు,సిబ్బందికి సూచించారు.టెస్టులు నిర్వహించి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు.ముఖ్యంగా జ్వరాలతో ఆసుపత్రులకు వచ్చే ప్రతి ఒక్కరికి రక్త నమూనాల సేకరణ, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్,డయేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా, మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ తనిఖీలో డాక్టర్ జి.రాజు,డిసిహెచ్ఎస్,డాక్టర్ జి.అనురాగిణి రెడ్డి,మెడికల్ సూపరింటెండెంట్, డాక్టర్ చంద్రకృష్ణ ఆర్ఎమ్ఓ, డాక్టర్ సుధాకర్ సీఎస్ జనరల్ మెడికల్,హేమలత న్యూరో సూపరింటెండెంట్, శ్రీమతి హెప్సిభా ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫీసర్, డాక్టర్ అపర్ణ, టి హబ్ ఇంచార్జి, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు..

## పోచమ్మ బోనాలు గోపాల్ పెట్ లో సందడి



గోపాల్ పెట్:- మండల కేంద్రం లో బుధవార%శీ% రోజు గ్రామ దేవత పోచమ్మ కు బోనాలు ఘనంగా నిర్వహించారు ప్రతి ఇంటి నుండి బోనాలు చేసి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు గ్రామస్తులంతా తప్పెట్ల డప్పుల మోతలతో శివసత్తుల పూనకాల మధ్య పోచమ్మ కు నైవేద్యాలు సమర్పించుకున్నారు. అనంతరం వర్షాలు బాగా కురిపించి ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని కోరుకున్నారు గత కొన్ని సంవత్సరాల నుంచి కులాల వారిగా గ్రామంలో ఉన్న పోచమ్మ మరియు ఈదమ్మ కు బోనాలు చేస్తున్నారు. ఊరి ప్రజలంతా ఒకే సారి ఏక తాటిగా బోనాల పండుగ నిర్వహిస్తే చూడటానికి కన్నుల పండుగగా ఉంటుందని ప్రజలు వాపోయారు.

# మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక చేయూత



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నోముల యాదగిరి తల్లి అమరావతి అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మృతురాలు అమరావతి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపడం జరిగింది అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య స్ఫూర్తితో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ వారి కుటుంబానికి 5000-/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి, డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి ,మాజీ ఎంపిటిసి దిగోజు నర్సింహచారి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య,పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు ఎలగందుల మహేష్ నాయకులు కట్టెకోల హన్మంతు,నాగం లక్ష్మారెడ్డి, తవిటీ రాములు,సుల్తాన్ పురుషోత్తం,జన్నాయికోడె యుగేందర్,బొంత అంజయ్య,రంగ శ్రీను,దొంతరబోయిన భాస్కర్,యాస వెంకట్ రెడ్డి,ఎండి ఉస్మాన్,పారుపల్లి బాలకృష్ణ,నల్ల నర్సయ్య,డబ్బేటీ రాములు,ఎలగందుల శ్రీనివాస్,కోరే మల్లేష్,తవిటి వెంకన్న,శిమ్మయ్య,కిరణ్, సుభాష్, భరత్ తదితరులు పాల్గొన్నారు...

## కామారెడ్డి జిల్లా నూతన సహకార శాఖ అధికారిణిగా. బి. మమత. నియామకం.

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. ఆగస్టు. 28.24.

హైదరాబాద్ టీ. ఎస్ మార్క్ఫెడ్ ఆఫీస్ నుండి బదిలీపై నూతనంగా జిల్లా సహకార అధికారిగా నియమించబడిన బి.మమత బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆశీస్ సాంగ్వాన్ కలిసి పుష్పగుచ్చం అందించారు. తదనంతరం తన కార్యాలయంలో జిల్లా సహకార అధికారిగా బాధ్యతలు చేపట్టినారు.

## వన మహోత్సవం కృషిని అభినందిస్తూ సన్మానించిన జిల్లా కలెక్టర్

పిచ్చుక హనుమండ్లు (విశ్రాంత ఉపాధ్యాయులు)
ప్రజాగొంతుక. కామారెడ్డి /. బాన్స్వాడ. ఆగస్టు. 28.24.



భాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న అతను తన స్వంత ఇంటి ఆవరణలో ప్రస్తుతం 300 మొక్కలు పెంచి వాటిని సంరక్షణ చేసినందుకుగాను మరియు గత 50 సంవత్సరాలుగా తాను బోధించిన ప్రతి పాఠశాలలో విద్యార్థులతో మొక్కలు నాటించి సంరక్షించేలా చేసినందుకుగాను తాను చేసిన కృషిని అభినందిస్తూ జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ బుధవారం కలెక్టర్ కార్యాలయంలో పిచ్చుక హనుమాన్లు ను సత్కరించడం జరిగినది . ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం. సురేంధర్ పాల్గొనడం జరిగినది .

## ప్రధమ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న ఎలక్ట్రానిక్స్ యూనియన్ బృందం

ప్రజా గొంతుక న్యూస్
ప్రతి నిధి నక్కల లింగారెడ్డి
అనుముల మండలం
( హాలియా మున్సిపాలిటీ )

నల్గొండ జిల్లా: నాగార్జున సాగర్ నియోజకవర్గం, అనుముల మండలం, (హాలియా మున్సిపాలిటీ ) లో గల ఆర్కే ఎలక్ట్రానిక్స్ షాప్ ఓనర్ రిక్కల శివ శంకర్ రెడ్డి - మేఘన కుమార్తె ప్రధమ పుట్టిన రోజు వేడుకలు మైసమ్మ గుడి దగ్గర నిర్వహించడం .ఈ కార్యక్రమానికి హాలియా ఎలక్ట్రానిక్స్ యూనియన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు శ్రీరామ ఎలక్ట్రానిక్స్,పి శ్రీనివాస్ గౌడ్.,నాగార్జున రెడ్డి, షేక్ చాంద్ పాషా, పానుగొండ్ల దిలీప్ కుమార్ గౌడ్, నాగిరెడ్డి, చిన్న మురుగేష్ లు, హాజరై రిక్కల శివ శంకర్ రెడ్డి - మేఘన కుమార్తె మొదటి పుట్టినరోజు. శుభాకాంక్షలు తెలియజేయడం శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొనడం పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...



లిమున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు...
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు అన్నారు. బుధవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 22 వ వార్డ్ లో వర్షాకాలం దృష్ట్యా డ్రైనేజీ సమస్య దోమల వల్ల విష జ్వరాలు వస్తున్నాయని వార్డ్ ప్రజలు చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావుని కలిసి ఆయన దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి కమీషనర్ ఎండి ఆయాజ్ తో కలిసి వార్డ్ లో పర్యటించి అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనె పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధుల బారిన పడకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎం డీ అయాజ్ , వార్డ్ అధ్యక్షుడు మంద రాజేష్ ,వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణా చేసిన ఇసుకకు వేలం...



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట మండలం శంభునిపల్లి గ్రామ సమీపంలోని పరిమళ కాలనిలో అక్రమంగా నిల్వచేయబడిన (1500) ట్రాక్టర్ ల ఇసుక కుప్పలను స్వాధీనం చేసుకుని నిల్వ చేయడం జరిగినది. అట్టి ఇసుక కుప్పలను తేది:02.09.2024 రోజున ఉదయం 11:00 గం.లకు వేలము వేయుటకు నిర్ణయించడమైనది. కావున ఆసక్తి గలవారు ప్రకటన తేదీ నుండి 31.08.2024 లోపు ధరావతు సొమ్మును తహశీల్దార్, జమ్మికుంట పేరున డి.డి. రూపంలో చెల్లించి వేలంలో పాల్గొనుటకు తెలుపనైనది.ఇట్టి ఇసుక శంభునిపల్లి గ్రామ సమీపంలోని పరిమళ కాలని నిల్వ ఉన్నట్లు తెలిపారు.ఆసక్తి గల వారు వేలంలోగా ఎప్పుడైనాను ఇసుక నిల్వలను తనిఖీ చేసుకోవచ్చని ఎమ్మార్వో గట్ల రమేష్ బాబు తెలిపారు. దీనికిగాను మొత్తం ఇసుక ఒకే లాటుగా వేలం వేయబడును , వేలం ప్రారంభ సమయములో ధరావత్తు సొమ్ము చెల్లించిన వారిని మాత్రమే వేలంలో అనుమతించబడును, వేలంలో అత్యధిక పాటదారు వేలం మొత్తం సొమ్మును వెంటనే చలానా రూపేన చెల్లించవలెను. లేనియెడల ధరావత్తు సొమ్ము తిరిగి ఇవ్వబడదు. మరియు వేలం రద్దు చేయబడును,వేలంలో పాల్గొనిన వారికి వేలం ముగిసిన వెంటనే వారి సొమ్ము (చెల్లించిన డి.డి) వాపసు ఇవ్వబడును. అత్యధిక పాటదారు సొమ్ము మాత్రం వేలంనకు అనుగుణంగా సర్దుబాటు చేయబడును.ఇట్టి వేలంను ఏదైనా కారణంగా రద్దు చేయుటకు దిగువ సంతకందారునకు అధికారం కలదు. అనే షరతులు వర్తిస్తాయని ఎమ్మార్వో ఒక ప్రకటనలో తెలిపారు.

## పెండింగ్ లో ఉన్న నాలుగు డి ఎ లను వెంటనే విడుదల చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆత్మకూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు , జిల్లా కార్యదర్శి దొడ్డి స్వామి కొణతం శ్రీనివాస్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ విధానాన్ని పునర్ధరించాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డిఎ లను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సి నివేదికను తెప్పించుకుని, వెంటనే ఫిట్ మెంట్ ప్రకటించాలని, జూలై 2023 నుండి పి ఆర్ సి ని అమలు చేయాలని, ప్రాథమిక పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను విద్యా వాలంటీర్లచే భర్తీ చేయాలని, 10000 పిఎస్ హెచ్ఎం పోస్టులను బీ ఈ డి, డి ఈడి ఎస్ జి టి లచే భర్తీ చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిరియాల దామోదర్ , జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ కట్టా రమేష్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దర్శనం వెంకన్న, జూకంటి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పనులను సెప్టెంబర్ 5 లోపల బిల్లులు పేమెంట్ పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ......
వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక

అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి అయిన వాటికి బిల్లు పేమెంట్ కొరకు ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.

బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొత్తం 333 పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కింద పనులు ప్రారంభించి దాదాపు అన్ని పూర్తి అయ్యాయని వాటికి సంబంధించిన బిల్లు చెల్లించేందుకు యం.బి లు ఇవ్వాల్సిందిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా చిన్న చిన్న పనులు ఎక్కడైనా పెండింగ్ ఉంటే వారంలో పూర్తి చేయాలని సూచించారు. బిల్లులు ఇచ్చేటప్పుడు ప్రధానోపాధ్యాయుడు, స్కూల్ కమిటీ సంతకంతో పాటు నాడు నేడు ఫోటోలు జతపర్చాలని సూచించారు.సెప్టెంబర్ 5 లోపల బిల్లులు పేమెంట్ ప్రక్రియ పూర్తి అయ్యేవిధంగ చూడాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, పంచాయతీరాజ్ ఈ . ఈ మల్లయ్య, రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు దేశ్య నాయక్, టీఎస్ ఈడబ్ల్యూఐ డిసి కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీనివాస్, డి. ఈ లు, ఏ. ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో హీరో సుమన్ జన్మదిన వేడుకలు..



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

అమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్ లో నిర్మించిన దికాప్ సినిమాలో ప్రధాన పాత్రలో నటించిన సీనియర్ నటులు హీరో సుమన్ జన్మదిన సందర్భంగా జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణి చేసి టపాసులు కాల్చారు.. చిత్ర దర్శకుడు జివిస్ గౌతంకృష్ణ మాట్లాడుతూ జమ్మికుంట లో నిర్మించిన దికాప్ సినిమా షూటింగ్ కి, జమ్మికుంట పట్టణనికి విచ్చేసి షూటింగ్ లో ప్రధాన పాత్రలో నటించిన సుమన్ హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.. త్వరలోనే టిజర్ విడుదల చేసి దసరా పండుగకి సినిమా ను విడుదలకు పూర్తి ఏర్పాట్లు చేస్తాం అన్నారు..అనంతరం అమ్మ ప్రొడక్షన్స్ అధినేత సినీ నిర్మాత సతీష్ నిమ్మల మాట్లాడుతూ.. అమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్ లో నూతన నటినటులకు కళాకారులకు అవకాశాలు ఇస్తూ మన జమ్మికుంట లోనే సినిమా నిర్మించం మీ అందరి ప్రోత్సాహంతో ముందుకు వెళుతున్నాం అన్నారుత్వరలోనే సినిమా ను విడుదల చేస్తాం అని తెలిపారు..ఈ కార్యక్రమంలో అమ్మ ప్రొడక్షన్స్ మేనేజర్ వెంకటేష్ నిమ్మల, ముక్క కార్తీక్ అలాగే సోషల్ మీడియా ఇన్చార్జి గొట్టే రాకేష్, లైటింగ్ ఇంచార్జ్ పోతుల రమేష్, శ్రీరామ్ టోనీ జక్కె విష్ణు నటీనటులు వడ్లూరి సర్వేశ్వర్, వెంకట్ మల్లన్న, సదాచారి, అశోక్ రమేష్, రాజేశ్వరరావు, శ్రీనివాస్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# శివంపేట మండలానికి నూతనంగా విచ్చేసిన తహసిల్దార్ కమలాద్రి.

మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.
కొడకాంచి సుదర్శన్ గౌడ్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 28:

మెదక్ జిల్లా. శివంపేట మండల నూతనంగా విచ్చేసిన తహసిల్దార్ కమలాద్రి గారిని బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ బాసంపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ జంగం విజయ వెంకటేష్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్,ఎస్టీ సెల్ మండల ప్రెసిడెంట్తిరుపతి రాథోడ్,కాముని నాగేష్, సూర్యం చౌహన్,మాజీ సర్పంచ్ రవి నాయక్, హరిబాబు, నందకిషోర్, మల్లేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ఏడవ గ్యారెంటీని అమలు చేయాలి...

మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ తిరుపతయ్య...
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్




ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన పారు గ్యారెంటీ లతోపాటు ఏడవ గ్యారంటీని అమలు చేయాలని మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ తిరుపతయ్య అన్నారు. జమ్మికుంట పట్టణంలో మానవ హక్కుల వేదిక సభ్యులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాసి విడుదల చేశారు. మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీగా మేము, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏడో హామీ అమలను డిమాండ్ చేస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రికి రాసిన బహిరంగ లేఖను బుధవారం జమ్మికుంటలో విడుదల చేశారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆరు హామీలతో పాటు రాష్ట్రంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉంటుందనే ఏడో హామీని ఇచ్చారని దానిని అమలు చేయాలని అన్నారు. కానీ గత తొమ్మిది నెలలుగా రాష్ట్రంలో ఆ విషయంలో ఎటువంటి పురోగతీ లేదనీ గత పరిపాలనలో లాగానే ప్రజల భావ ప్రకటనా స్వేచ్ఛపై, ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులపై, ప్రజల గౌరవంపై పోలీసుల అత్యాచారాలు యధావిధిగా కొనసాగుతున్నాయన్నారు. సభలు, సమావేశాలు, నిరసనలకు ఎప్పటిలాగానే అనుమతి ఇవ్వటం లేదనీ నిరసనలు తెలియజేసే సంఘాలను ముందస్తు అరెస్టుల పేరిట రాజ్యాంగ విరుద్ధంగా ఇంటి వద్ద నుండి పట్టుకెళ్ళి పోలీస్ స్టేషన్లో బంధిస్తున్నారనీ నిరసనకారులపై లాఠీలు ఝులిపించడం యధావిధిగా జరుగుతున్నదనీ తెలిపారు. పోలీస్ స్టేషన్లలో దొంగతనం పేరు మీద బలహీన వర్గాల వారిని, మహిళలను చిత్రహింసలు పెట్టడం ఎప్పటిలాగే కొనసాగుతున్నదనీ ఈ పోలీసు అత్యాచారాలకి సహజంగానే పేద వర్గాలు, నిమ్న కులాలు, ప్రత్యేకించి దళితులు ఎక్కువగా బలి అవుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిస్థితిలో మార్పు తీసుకొస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఈ దిశగా ఇంకా ఎటువంటి విధానపరమైన చర్య తీసుకోకపోవటం మంచిది కాదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి తాను స్వయంగా హోం మంత్రి కూడా కాబట్టి, వెంటనే ఏడవ హామీ అమలు విషయం సమీక్షించాలి. హక్కుల సంఘాలు, మేధావులు, ముఖ్యంగా దళితుల, స్త్రీల, ఆదివాసీల మైనారిటీల కోసం లాభాపేక్ష లేకుండా పనిచేస్తున్న సంఘాల బాధ్యులతో విస్తృత సమావేశం ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిపాలన కొనసాగే విధంగా ముఖ్యమంత్రి వెంటనే కార్యాచరణ తలపెట్టాలని ఈ లేఖ ద్వారా మేము గుర్తు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ తిరుపతయ్య, సభ్యులు ఎస్ అచ్యుత్, ఎం కిరణ్, కొత్తూరు కుమార్, ఆర్.సమ్మయ్య, సదానందం, ఆర్. అంచు తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ బాధ్యులు గుంటి సామ్రాజ్యం, మోహన్, రాజేష్ భారత్ బచావో నాయకులు బి.సదానందం, పి. వెంకట్రాజం ( మాజీ ఎంపీపీ ) , వేల్పుల రత్నం, కె . శామ్యూల్, ఓదెలు ఇతర సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ మున్సిపాలిటీలో 6వ వార్డు లొ సిసి రోడ్డు పనులు పరిశీలించిన కౌన్సిలర్ ఆయిల్ కుమార్



ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో

శంషాబాద్ మున్సిపాలిటీ 6వ వార్డులో పాత గొల్లపల్లి రోడ్డు నుండి కాజీ గల్లీ వరకు శంకర్ మట్ రోడ్ మీదుగా సుమారు 25 లక్షలతో మంజూరైన ప్రధాన రోడు పనులు పరిశీలించిన 6వ వార్డు కౌన్సిలర్ ఆయిల్ కుమార్, ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ నాణ్యతతో కూడిన రోడ్ వేయాలని, ప్రజలకు అందుబాటులో తేవాలని కాంట్రాక్టర్కు సూచించడం జరిగినది.

## ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత.



గోపాల్ పేట్:-మండలంలోని అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఓ డాక్టర్ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన గొల్ల పుల్లయ్య మండల కేంద్రంలో అక్రమంగా ప్రభుత్వ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఫిల్టర్ ఇసుకను తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. అక్రమ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ యజమాని గొల్లపుల్ల య్య డ్రైవర్ శివ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు


## ఎలాంటి షరతులు లేకుండా రైతుల రుణ మాపి అందరికీ వర్తింప చేయాలి

మద్దికుంట. బి. ఆర్. ఎస్. నాయకులు. బస్వాపురం రాజగౌడ్.డిమాండ్.
ప్రజా గొంతుక న్యూస్/ రామారెడ్డి ఆగస్టు 28.24



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పంట రుణమాఫీ అమలు కోసం విడుదల చేసిన మార్గదర్శకాలను సవరించి వాటిలోని షరతులను ఎత్తివేసి రైతులందరికీ రెండు లక్షల రూపాయల ను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన బి. ఆర్ ఎస్. సీనియర్ నాయకులు రాజగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ఆర్థిక భారాన్ని తగ్గించుకునే విధంగా కనబడుతుందని,గత ప్రభుత్వం చేసిన రుణమాఫీ కొందరికి అందడంతో ప్రజాగ్రహానికి గురైందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు.రైతులు రుణమాఫీ విషయంలో అయోమయానికి గురవుతున్నారని నిత్యం బ్యాంకుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులు రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను త్వర గతిన పరిష్కారం చూపి రైతులందరికీ న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చిలువేరు సమ్మయ్య గౌడ్



ప్రజా గొంతుక/ కేసముద్రం/ ఆగస్టు/ 28

బుధవారం కేసముద్రం మండలం తాళ్ల పూసపల్లి గ్రామంలోని చంద్రకళ(లేట్)-సత్తయ్య ల కుమారుడు వేణు వివాహం వధువు రాజేశ్వరితో జరగగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఈ వివాహ మహోత్సవానికి హాజరై నూతన మధువరులకు నూతన వస్త్రాలు బహుకరించి అక్షింతలు వేసి వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గాజుల రవి,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్, నరేటి కొమరయ్య, రాచర్ల రాములు, సమ్మెట వెంకన్న, సత్తయ్య,యాదగిరి, వీరన్న,సుధాకర్,అనిల్, రాజేందర్,శ్రావణ్, సురేందర్,వంశీ,సుభాష్
తదితరులు పాల్గొన్నారు...

## మగువలు మెచ్చే వస్త్రాలయం ఆకృతి



ఆకృతి నూతన వస్త్రాలయం ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: మగువలు మెచ్చే వస్త్రాలయం ఆకృతి వస్త్ర దుకాణంలో మహిళలకు కావలసిన ఆదునిక డిజైన్ లలో డ్రెస్ మెటీరియల్, కుర్తీస్, సెట్స్, వెస్టర్న్ వేర్ ఇంకా ఫ్లాజో సెట్స్, జీన్స్ ఆకర్షణీయమైన రంగులలో లభిస్తాయని ఆకృతి వస్త్రాలయం యజమాని చిప్ప సత్యనారాయణ అన్నారు. బుధవారం నాడు జాతీయ రహదారి సర్వీసు రోడ్ రామరాజ్ కాటన్ షోరూం పక్కన ఆకృతి షోరూమ్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చిప్ప ప్రవీణ్, చిప్ప లింగమూర్తి, గుర్రం మురళీకృష్ణ, సిబ్బంది బొడ్డుపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడి కి ఆర్థిక సహాయం

### అందించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకట చారి

### ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం, వి ఎస్ ఆర్ నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కాలియా చిట్టి బాబు భార్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది .వారి కుటుంబాన్ని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకట చారి పరామర్శించి 5000 ఆర్థిక సహాయం అందించారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కట్కూర్ మరియు వి ఎస్ ఆర్ నగర్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## సీజనల్ వ్యాధులతో జాగ్రత్త

దోమల బెడదనుండి గ్రామ ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించాలి
జిల్లా రజక సంఘం కార్యదర్శి,సోషల్ మీడియా కన్వీనర్ మోత్కూర్ వెంకటేష్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల ప్రజలు వర్షాల కారణంగా టైఫాయిడ్ మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని జిల్లా రజక సంఘం కార్యదర్శి,సోషల్ మీడియా కన్వీనర్ మోత్కూర్ వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దోమల నియంత్రణ గురించి గ్రామపంచాయతీ నుండి దోమల స్ప్రే ఏర్పాటు చేయాలని తెలిపారు.ఇండ్ల మధ్య కాళీ ప్రదేశంలో చెత్త వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ముఖ్యంగా ఇంటి చుట్టుముట్టు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.ఇంటి చుట్టు తెలియని వాళ్ళు చెత్త వేయడం వల్ల చుట్టుపక్కల ఉన్న ప్రజలందరికీ వివిధ వ్యాధుల నుండి ప్రజల అనారోగ్యం గురవుతున్నారు. ఈ వ్యాధుల వల్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు.డెంగ్యూ జ్వరం,ఏజిప్తి దోమ ద్వారా వ్యాప్తి చెందుతుంది.ఇది నిలకడగా ఉన్న నీటిలో సంతానోత్పత్తి చేస్తుంది.బక్కెట్లు, డ్రమ్ములు,పూల కుండలు,బావులు మరియు చెట్ల రంధ్రాలు వంటివి.దోమ కుట్టిన తరువాత డెంగ్యూ జ్వరం అభివృద్ధి చెందడానికి నాలుగు నుండి ఏడు రోజులు పడుతుంది.డెంగ్యూ జ్వరం అధిక జ్వరం,దద్దుర్లు,తలనొప్పి, తక్కువ ప్లేట్ లెట్ కౌంట్ మరియు హైపర్ సెన్సిటివిటీ ద్వారా వర్గీకరించబడుతుందని సూచించారు.



# కార్యకర్త కుటుంబానికి విద్యనాథ్ అండ...

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**



కార్యకర్త కుటుంబానికి అండగా పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాద్ నిలుస్తున్నారు.

బచ్చన్నపేట మండలం పడమటి కేశవపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయిన ఎర్రోళ్ల కుమార స్వామి తల్లి ఎల్లమ్మ నిన్న సాయంత్రం అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ తను అనివార్య కారణాల వల్ల రాకపోవడానికి చింతంచి, ఎల్లమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబంలో మనో ధైర్యాన్ని నింపే ప్రయత్నంలో భాగంగా ప్రగాఢ సానుభూతి తెలుపుతూ గ్రామ అధ్యక్షుడైన చల్ల సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో 5000 రూపాయలు అందిచడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల శివ, సుందు రవీందర్, జనరల్ సెక్రెటరీ ఎర్రోళ్ల నరసింహ, శేరి నరసయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు కాయిత గణేష్, ఆరుగొండ సాయిరాం, గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీధర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆడబిడ్డ పెండ్లికి పెద్దన్న శివకుమార్ గౌడ్

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**



బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామంలో కర్రె వజ్రమ్మ కొమురయ్య కుమార్తె అన్విక వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి వారికి పెళ్లి కానుకగా 5000ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్. ప్రతి పేద కుటుంబానికి సాయం చేయడమే పనిగా పెట్టుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ ను గ్రామస్తులు అభినందించారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంబాల ఆగయ్య, పసుల సిద్ధిరాములు ,ఎంటె శ్రీనివాస్ ,కొండి ఉప్పలెడ్డి మల్ల కిష్టయ్య, గొంగిడి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ అమరవీరులకు ఘన నివాళులు

**ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు,ఈ సందర్భంగా సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఆనాడు తెలుగుదేశం చంద్రబాబు ప్రభుత్వం కరెంటు చార్జీలు విపరీతంగా పెంచి రైతుల పైన ప్రజల పైన అనేకమైనటువంటి చార్జీల బారాలు మోపిందని అన్నారు, ఆనాటి విద్యుత్ చార్జీల పై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమంలో కరెంట్ చార్జీలు తగ్గించాలని హైదరాబాద్ బషీర్బాగులో పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్న సందర్భంలో బాలస్వామి,రామకృష్ణ, విష్ణువర్ధన్ ,లు ఆ పోరాటంలో తుపాకి తూటాలకు భలై అమరులైనారని అన్నారు, ఆనాటి పోరాట ఫలితంగానే రైతులకు ప్రజలకు ఉచిత కరెంటు వస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రామగుండం అశోక్, తాడూ వెంకటప్ప, పొన్నాల రాజవ్వ, బడంగల్ బలరాములు, కంత్రి ఐలయ్య ,సులోచన, కుమ్మరి గున్నమ్మ ,కామిని మాధవి, అమ్రాజు లక్ష్మి, మాచర్ల జయవ, హమ్రాజు రామ, తదితరులు పాల్గొన్నారు .

**పట్టణానికి చెందిన 1 వార్డు కౌన్సిలర్ భర్త రామగాళ్ల విజయ్ కి జరిగిన ప్రమాదంలో అతని చేయి విరగడంతో పాటు మరికొన్ని గాయాలవ్వగా విషయం తెలుసుకొన్న ఎన్.ఎస్.యూ.ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు లోక్కుంట్ల ప్రవీణ్ మరియు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గా పోటీ చేస్తున్న బాల్నే నరేష్ బాధితుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి మాట్లాడి పరామర్శించారు.**



**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

# మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు .

**ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి**





పెద్దపల్లి పట్టణంలోని హనుమంతునిపేట (రాంపల్లి) రైల్వే గేటు , చందపల్లి వద్ద గల డబుల్ బెడ్ రూం లకు డి.ఎం.ఎఫ్.టీ ప్యాకేజీ 2 ద్వారా రూ. 3.45 కోట్ల రూపాయలతో మౌళిక సదుపాయాలయిన రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణం, నీటి సరఫరా, విద్యుత్ సరఫరా కు ఆనందంగా దాదాపు మొత్తం కలిసి రూ. 5 కోట్ల నిధులతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), మున్సిపల్ చైర్మన్ తో కలిసి నూతన పనులకు శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణ శ్రీ , పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, పెద్దపల్లి తహసీల్దార్, మున్సిపల్ సిబ్బంది, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, డబుల్ బెడ్ రూం లబ్దిదారులు , తదితరులు పాల్గొన్నారు.

అనంతరం మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతే రాజు అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి మండలం రాగినేడులో అప్పన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సొసైటీ నిధులు రూ. 20 లక్షలతో నిర్మించనున్న గోదాం నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 8 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేసి నిధులు కేటాయించిందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రూ. 2 లక్షలు రుణమాఫీ చేశామని చెప్పారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేసి తీరుతామని భరోసా ఇచ్చారు. సాంకేతిక కారణాలతో కొందరు రైతులకు రుణమాఫీ కాలేదని వాటిని రాష్ట్ర ప్రభుత్వం సరి చేస్తోందన్నారు. రైతులు ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు నమ్మొద్దని, ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం మేలు చేస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం సొసైటీ పాలకవర్గం, గ్రామస్థులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో విండో ఛైర్మన్ చింతపండు సంపత్, సిఈఓ తిరుపతి, డైరెక్టర్లు సోమ చంద్రయ్య, చింతపండు మల్లయ్య, యెల్లంకి స్వామి, తాడిషెట్టి సదయ్య, గందు వెంకన్న, కొత్త వెంకటమ్మ, లోకిని శారద, ఎడెల్లి శంకరయ్య, గుమ్మడి విజయ్, తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూతగా పెద్దపల్లి పట్టణంలోని బుధవారం రోజున 4 వ వార్డు కి చెందిన వరలక్ష్మి కి వచ్చిన సూపర్ మార్కెట్ ను పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ ,మహిళలతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు .ముందుగా ఎమ్మెల్యే కు స్వాగతం పలికిన మహిళలు, స్థానిక వార్డు ప్రజలు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పథకంలో భాగంగా పెద్దపల్లి పట్టణంలో సూపర్ మార్కెట్ ప్రారంభించి అనంతరం యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలియజేశారు.స్థానికంగా లభ్యమయ్యే వనరులు, వస్తువుల ఆధారంగా.. ప్రజల అవసరాలకు తగ్గట్టుగా మహిళా శక్తి బిజినెస్ మోడల్స్ రూపొందించి రానున్న ఐదేళ్లలో మహిళ సంఘాలకు బ్యాంకు రుణాలు అందిస్తామని ఎమ్మెల్యే విజయరమణ రావు పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళా స్వయంసహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం పలు బిజినెస్ మోడల్స్ ను గుర్తించిందన్నారు. వాటిలో ప్రధానమైన ఆధార్ కేంద్రాలు, మీ%-% సేవ సెంటర్లు, పౌల్ట్రీ, డెయిరీ వ్యాపారాలు, క్యాంటీన్లు, స్టార్టప్ కంపెనీలకు ప్రభుత్వం అన్నిరకాల ప్రోత్సాహకాలు అందించడంతో పాటు, వడ్డీలేని రుణ సౌకర్యం కూడా కల్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు మహిళా సంఘాలు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.